స్థాపితము 1926 రిజిస్టర్ నెం ఎ. 98

DIR. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 120 : : హైదరాబాద్, బుధవారము 10 - 5 - 1961 6 పేజీలు 7 నయాపైసలు

101408

కొబ్బరికాయలనుండే నేరుగా నూనెతయ్యారీ

ఎర్నాకులం, మే 9: కొబ్బరికాయల నుండే నేరుగా కొబ్బరి నూనె తయారు చేసే యంత్రాన్ని ఒక పశ్చిమ జర్మనీ సంస్థ వారు మైసూరులోని కేంద్ర ఆహార పరిశోధక సంస్థకు ఇచ్చారు. ఈ యంత్రం వల్ల కొబ్బరి విడదీయకుండా కొబ్బరికాయలనే కట్టర్-రోలర్ మిల్లుల ద్వారా సలగగొట్టి నూనె తీయవచ్చు. దీనివల్ల లభించే నూనెలో 50 శాతం పైగా ప్రొటీన్లు ఉంటాయట. చివరకు మిగిలే పిప్పి ఒక పిండివలె తయారౌతుందనీ అది కూడా వాడడానికి వీలుగా దాని సుపోషకత పరిశీలింపబడుతున్నదనీ కేంద్ర కొబ్బరి కమిటీ ప్రకటించింది.

తూర్పు పాకిస్తాన్‌లో తుఫాను: 5గురి మృతి

ఢాకా, మే 9

తూర్పు పాకిస్తాన్ జిల్లాలన్నింటినీ నేడు ఊపివేసిన 100 మైళ్ళ వేగంగల తుఫాను గాలికి 5 గురు చనిపోయారు. ఇద్దరు కనిపించడం లేదు, మరో 5 గురు గాయపడ్డారు. ఆస్తి నష్టం కూడా అధికముగానే ఉండగలదని అంచనా వేస్తున్నారు. ఈ వెనుగాలికి ఇళ్ళు కూలాయి. 89 పడవలు మునిగాయి. ఢాకా అంతా అంధకార బంధురంగా ఉంది. చిట్టగాంగ్, నవఖాలీ జిల్లాలు వేరుబడిపోయాయి. ఢాకాలో 8 వేలు, నారాయణగంజ్‌లో 8 0 ఇళ్ళుకూలాయి.

కట్నంకోరడం, ఇవ్వడం, పుచ్చుకోడం శిక్షార్హాలుగా నిర్ణయం

బహుమతులు మాత్రం కట్నంగా జమకావనిపార్లమెంటుస్పష్టీకరణ

ప్రొసిక్యూషన్‌కు ముందు రాష్ట్ర ప్రభుత్వ మంజూరీ ఉండాలన్న సవరణ ఆమోదం

హర్షధ్వనులతో ఉభయ సభల ప్రత్యేక సమావేశం ముగింపు

న్యూఢిల్లీ, మే 9

ప్రత్యక్షముగా గాని పరోక్షముగా గాని వరకట్నాలను డిమాండు చేయడము, లేదా ఇవ్వడము, లేదా తీసుకోడము నిషేధిస్తూ యీచర్యలు శిక్షార్హాలుగా పేర్కొంటూ యీవేళ పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశములో వరకట్న నిషేధముబిల్లు ఆమోదింపబడింది. వివాహ సందర్భముగా ఇచ్చి పుచ్చుకోటాలు కాకుండావధూవరులకు ఇవ్వబడే బహుమతులు కట్నముగా లెక్కగట్టబడరాదని నిర్ణయింపబడింది.

ఈ రకముగా లోకసభ, రాజ్యసభల అభిప్రాయాల్ని పొందువరుస్తూ వరకట్నానికి నిర్వచనము చెప్పడము ద్వారా ఉభయ సభల అభిప్రాయ భేదాలూ తొలగింపబడి వరకట్న నిషేధము బిల్లు అంగీకరింపబడినట్లయింది. శాస్త్రాంగములో 108 నిబంధన ప్రకారము యిప్పుడీబిల్లు విధివిధిగా ఉభయసభలచే అంగీకరింపబడి నట్లయి రాష్ట్రపతి ఆమోదానికి పంపబడుతుంది.

వరకట్న నిర్వచనానికి ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా అప్పచేయాలి చేర్చాలన్న రాజ్యసభ సవరణను రెండు దిశాల చర్చల తర్వాత నేడు ఏకగ్రీవముగా అంగీకరించారు. వరకట్నమంటే వివులీకరించే పేరాను బిల్లులో ఉంచాలని పట్టుబట్టింది. ఇది కూడదన్న సవరణ 192-280 ఓట్లు వచ్చి వీగిపోయింది. ఈబిల్లుపై చర్చ సందర్భముగా ఇదొక్కటే ఓటింగ్ జరిగిన అంశము. ఈ వివులీకరణను గురించిన ఓటింగ్‌లో కాంగ్రెసుపార్టీ తన సభ్యులకు ఓటింగ్ స్వేచ్ఛనిచ్చింది.

వరకట్నం కోరడం శిక్షార్హమనీ అయితే ప్రొసిక్యూషన్లకు ముందు రాష్ట్ర ప్రభుత్వం లేదా దాని ప్రతినిధుల మంజూరీ ఉండాలన్న ఉపన్యాయమంత్రి శ్రీ హనుమన్‌థయ్ సవరణ ఆమోదించబడింది. ఈ మంజూరీ మాట అక్షరలేదన్న యీ సవరణపై సవరణ వీగిపోయింది. కేవలం 50 మంది మాత్రమే అనుకూలముగా ఓటు చేశారు.

నేటి చర్చలో శ్రీ జయపాల్‌సింగ్ (జార్ఖండ్) బిల్లును పూర్తిగా వ్యతిరేకించారు. ఇలాంటి నిషేధాలు తనకు సమ్మతం కావనీ లక్షలాది ఖనిజీయ ఆదివాసుల ఆచార సంప్రదాయాలపట్ల ఇది జోక్యం కాగలదనీ ఆయన అన్నారు. ఆచార్య కృపలానీ కూడా బిల్లును వ్యతిరేకిస్తూ శాసనాల ద్వారా యీ పద్ధతులు తొలగవనీ మహిళలు పురుషులకు వ్యతిరేకంగా సత్యాగ్రహం చేయాలనీ అన్నారు.

హర్షధ్వనుల మధ్య బిల్లు ఆమోదింపబడిన పిమ్మట స్పీకర్ యీ ప్రత్యేక సమావేశాన్ని ముగిస్తూ ప్రకటన చేశారు.

ఆఫ్రికా రాజ్యాల మధ్య సాన్నిహిత్యం

ఆర్థికాభివృద్ధి సాధనకు అవశ్యకమని ప్రెసిడెంట్ కెన్నడీ

వాషింగ్‌టన్, మే 9

ఆఫ్రికా రాజ్యాలు తమలోతాము అధికముగా సహకరించుకోడాన్ని ఆహ్వానిస్తూ యు. ఎస్. అధ్యక్షులు కెన్నడీ లైబీరియా అధ్యక్షులు ట్యూబ్‌మాన్‌కు ఒక సందేశము పంపారు. లైబీరియా రాజధాని మొన్రోవియాలో జరుగుతున్న స్వతంత్ర ఆఫ్రికన్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశానికి నీకు సందేశాన్ని పంపుతూ ఈ రాజ్యాలు ఆర్థికాభివృద్ధి సాధనలో ఎక్కువ సాన్నిహిత్యాన్ని కనబరచుకోవాలని కోరారు.

శుక్రవారం జెనీవా సమావేశం ఖాయం

కాంబోడియాతప్ప అన్నిదేశాలూ పాల్గొంగలవని బ్రిటను ఆశాభావం

లండన్, మే 9

లావోస్‌లో ఉభయ పక్షాలూ సంప్రదించుకొని అంగీకారం కుదుర్చుకొని ఏర్పాటు చేసుకొనే మిశ్రమ ప్రభుత్వం తరపున ప్రతినిధులు హాజరైనా కాకపోయినా శుక్రవారం నాడు లావోస్ సమస్యపై సమాలోచనకు జెనీవా సమావేశం మునుపు అనుకున్నట్లు జరిగి తీరాల్సిందేనని బ్రిటన్ భావిస్తున్నది

లావోస్‌లో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటునకు అవకాశం ఇచ్చేందుకు మే 12న జెనీవా సమావేశం జరుగకపోయిదా పడవచ్చునని యింతవరకూ అనుకొంటూ వచ్చారు. లావోస్ ఉభయపక్షాలే పరస్పరం సంప్రదించుకొని-జెనీవాలో 14 రాజ్యాల ఒత్తిడిమీదముగాకాకుండా-మిశ్రమ ప్రభుత్వం ఏర్పరచుకోవాలని బ్రిటన్ కోరుతున్నది. లావోస్‌ను కమ్యూనిస్టు అనుకూల ఉత్తర లావోస్, పాశ్చాత్యానుకూల దక్షిణలావోస్‌గా విభజించడము బ్రిటన్‌కు సమ్మతి కాదు. కొన్ని అమెరికన్ వర్గాలు మాత్రము లావోస్ విభజనను సమర్థిస్తున్నాయి.

మాస్కోలో బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాంక్ రాబర్ట్సు స్వయముగా రష్యా విదేశాంగమంత్రి గ్రోమికోను కలిసి 80 నిమిషాలు చర్చించాడు. గ్రోమికో రేపు జెనీవాకు బయలు దేరుతాడని తెలుస్తున్నది.

లావోస్ ప్రభుత్వం తరపున ఒక ప్రతినిధి వర్గాన్ని పంపే విషయమై లావోస్ రాజు సావంగ్ వతానాతో చర్చించడానికి లావోస్ దక్షిణపక్ష ఉపప్రధాని జనరల్ ఫౌమీనోసరాన్ నేడు వియంటైన్ నుండి లువాంగ్ ప్రవాంగ్‌కు వెళ్ళాడట. జెనీవాసమావేశానికి సావంగ్ వతానా సమ్మతించకున్నప్పటికీ వామపక్ష ప్రతినిధివర్గము నాయకుడుగా ప్రిన్స్ సౌవన్న ఫౌమాను పంపుతున్నట్లు ప్రకటింపబడినందున వియంటైన్ ప్రభుత్వ ప్రతినిధివర్గము కూడా పంపబడవచ్చునని కుంటున్నారు లావోస్ వామపక్ష ప్రతినిధివర్గం, చైనా ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గాలూ నేడు పెకింగ్ నుండి జెనీవాకు బయలు దేరాయి. చైనా ప్రతినిధి వర్గ నాయకుడు. ఉపప్రధాని మార్షల్ చెన్ యీతో ప్రధాని చౌఎన్‌లై ప్రత్యేక చర్చలు జరిపాడు. చౌఎన్‌లై బ్రిటిష్ ఛార్జ్‌డి అఫేర్స్‌తో కూడా ప్రత్యేకంగా సంప్రదించాడు. చైనా ప్రతినిధి వర్గము పెకింగ్ నుండి నేడు మాస్కో వచ్చింది. ఈ రాత్రి చైనా వైస్‌ప్రధాని లూటింగ్ యీ జెకోస్లొవాక్ శాంతీయ దినోత్సవ సభలో ప్రసంగిస్తూ అమెరికా జెనీవా సమావేశానికి అంగీకరించినప్పటికీ హాజరవుతుందో లేదో తెలియడం లేదన్నాడు. పెకింగ్ నుండి చైనా ప్రతినిధివర్గంతో పాటు ఉత్తర వియత్నాం, పాథెట్ లావో, తటస్థ లావోస్ ప్రతినిధి వర్గాలుకూడా బయలుదేరాయి.

ఒక్క కాంబోడియా తప్ప మిగిలిన అన్ని దేశాలూ జెనీవా సమావేశంలో పాల్గొంటాయనే బ్రిటన్ భావిస్తున్నది. గురువారం సాయంత్రం బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడుగా విదేశాంగ మంత్రి లార్డువోంబ్ బయలుదేరాడు.

పురుషులపై ఆడవారి పెత్తనం

పార్లమెంటులో ఆచార్య కృపలానీ స్వానుభవ ప్రకటన

న్యూఢిల్లీ, మే 9

ఇళ్ళల్లోనేకాక పార్లమెంటులోకూడా మహిళలు పురుషులమీద పెత్తనముచలాయిస్తున్నారనినేడుఆచార్యకృపలానీ ఛలోక్తి విసిరారు. వరకట్ననిషేధబిల్లు మీద సభ్యురాండ్రు చూపిన శ్రద్ధాసక్తుల్ని ప్రస్తావించి యీ బిల్లు చెవరైనా వ్యతిరేకిస్తే అభ్యుదయ నిరోధకుడనే స్థాయికి వచ్చిందనీ మన దేశములో ఉన్నంత ఆడవారి అధికారము మరెక్కడా కనిపించడము లేదనీ అన్నారు. తానూ యిందుకు లోబడిన వాడినేనని పేర్కొంటూ తన భార్య (శ్రీమతి సుచేత కృపలానీ యు. పి. మంత్రిణి) తనతో సంప్రదించకుండానే యు. పి. కి వెళ్ళిపోయిందనీ ఆమె తనకు తానే పెత్తందారు కాక కొంత వరకూ వాకూ పెత్తందారేననీ యీ అధునాతన ప్రపంచములో కనీసం తన భార్య ఎక్కడ ఉందో తెలుసుకోగల భర్తను కాబట్టి తాను అదృష్టవంతుడనేనని ఆచార్య కృపలానీ ప్రస్తావించారు.

అగ్నిప్రమాదానికి శ్రీ ఆహుతి

హైదరాబాద్, మే 9

కృష్ణాజిల్లా అన్నవరం గ్రామములో యీనెల 5వతేదీ సంధ్యవేళ సంభవించిన అగ్ని ప్రమాదంలో చిన్నబోయిన శోటమ్మ అనే ఆడపిల్ల ఒళ్ళు కాలి, మరునాడు రాత్రి బందరు ప్రభుత్వ ఆస్పత్రిలో చనిపోయింది

గురుదేవునికి విశ్వ వ్యక్తిత్వ అవగాహన

కులమత సంకుచితత్వాలతో పెనగులాడుతున్న ప్రజకు ప్రధాని అభ్యర్థన

విశ్వ భారతిలో 8 గురికి దేశికోత్తమ పట్టు ప్రదానం

శాంతినికేతన్, మే 9

గురుదేవుని ప్రస్తుతించి అంతటితో సరిపుచ్చుకోకుండా ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ జీవితాల్ని గడపాల్సిందిగా భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు శాంతినికేతన్‌లోని ఆమ్రకుంజంలో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ ప్రజల్ని కోరారు. ఆయన యెంత సంస్తుతిపాత్రుడైనప్పటికీ శాంతినికేతన్, విశ్వభారతుల అభ్యున్నతియే రవీంద్రునికి నిజమైన సంస్మృతి చిహ్నాలని ఆయన అన్నారు.

ప్రపంచంలో ప్రతిచోటా జరుగుతున్న రవీంద్ర జయంత్యుత్సవాలకన్న శాంతినికేతన్‌లో నేడు జరుగుతున్న ఉత్సవం విశిష్టమైనదని ప్రధానిపేర్కొన్నారు. భవిష్యత్తరాల వారి అనుభవానికై పండ్లు పండే విజ్ఞానవృక్షాన్ని కాయన ఇక్కడ జీవావాసం చేశారన్నారు. విశ్వభారతి ఆచార్యులు, విద్యార్థులు కూడా తాము రవీంద్రుని ఆదర్శాల నెంతవరకు పాటిస్తూన్నదీ ఆత్మపరీక్ష చేసుకోదగిన దినమిది అని ప్రధాని పేర్కొన్నారు. ఈనాడు విద్యారంగం విస్తరించి భవనాలు పెరిగిపోతున్నాయి. అది అవసరమే గాని విద్యాస్ఫూర్తి దెబ్బతింటున్నది. శాంతినికేతన్‌లో ఒక ఆశ్రమవాతావరణముంది. మనం విద్యబోధించవలసిన్న వ్యక్తులను గురించి ముందు ఆలోచించాల్సి ఉంటుంది అని శ్రీ నెహ్రూ అన్నారు. రవీంద్రుని వైశిష్ట్యాన్ని ఆయన అభినందించారు. వ్యక్తిత్వపు పరిధుల్ని దాటి గురుదేవుడు విశాల విశ్వపరిధిలోకి నడిచిన దేశభక్తుడని ప్రధాని సంస్తుతించారు. కులమతతత్వాలు దేశసమైక్యతకు భంగకరంగా తయారవుతున్న వాతావరణంలో పెరుగుతున్న ప్రజలు గురుదేవుని విశ్వవ్యక్తిత్వాన్ని అవగాహన చేసుకోవలసిందిగా శ్రీ నెహ్రూ అభ్యర్థించారు. తాను దేహ్రాడూన్ జైలులోఉండగా విశ్వకవి మరణించారనీ అంతకుముందు రెండు నూరేళ్ల క్రితం తాతాయనను కలిసి విశ్వభారతి ద్వారా సేవచేద్దామనిఉన్నట్లుపేర్కొన్నాననీ యిప్పుడైనా తనకూ విశ్వభారతికి కొంత సంబంధముండడం సంతోషంగా ఉందనీ శ్రీ నెహ్రూ వ్యక్తపరిచారు.

దేశికోత్తమ పట్టప్రదానం

విశ్వభారతి ఆచార్యుడయిన శ్రీ నెహ్రూ నేటి స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. విశ్వభారతిలోని ఉన్నతపట్టం "దేశికోత్తమ" నేడు ఒక ఇటాలియన్ పాశ్చాత్య పండితునితో సహా 8 మంది భారతీయులకు ఇవ్వబడింది. ఈ పట్టం పొందిన వారు: డా॥ రాధాకృష్ణన్, ప్రొ॥ సత్యేంద్ర బోస్, డా॥ కె. ఎం. జోస్, ప్రొ॥ వి. వి. మహాలానాబిస్, ప్రొ॥ హుమాయూన్ కబీర్, గోపీశ్వర దెత్తీ, అల్లా ఉద్దీన్ ఖాన్, ప్రొ॥ జెప్పీట్టుక్కీ.

విశ్వభారతి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. సేన్ స్వాగతోపన్యాసమిచ్చారు.

శాంతినికేతన్‌లో రవీంద్ర సదన మందలి గ్యాలరీ విభాగం "చిత్ర"కు నేడు ప్రధానినెహ్రూ ప్రారంభోత్సవం జరిపారుకూడా. ఈ "చిత్ర"లో గురుదేవుని ఫొటోలు, ఆయన వ్రాసిన చిత్రాలు, ఆయన వదిలిపోయిన వస్తువులు ప్రదర్శించబడుతాయి.

3,136 చిన్నతరహా నీటి పారుదల వనరులు

నల్గొండజిల్లా పరిషత్తుకు, సమితులకు మార్చబడినవని శ్రీ జి. ఎస్. రెడ్డి వెల్లడి

నల్లగొండ, మే 9

ప్రభుత్వ ఉత్తర్వులను పురస్కరించుకొని ఒక్కొక్కటి 10 అంతకు తక్కువ ఆయకట్టుగల 3,36 చిన్నతరహా నీటి పారుదల వనరులను కలెక్టరు జిల్లాపరిషత్తుకు, పంచాయత్ సమితులకు మార్చాడని నల్లగొండ జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి ఇచట వెల్లడించారు. ఇంకా 800 నీటి పారుదల వనరుల మార్పు జరుగాల్సి ఉందని కూడ ఆయన చెప్పారు.

వివిధ పంచాయత్ సమితుల సమావేశాలు జరిపి చిన్నతరహా నీటి వనరుల విషయాలను చర్చించుట జరిగిందని అట్టి వనరుల నన్నిటినీ అభివృద్ధి పరుచుటకు ఒక పథకము నిర్ధమి చేయబడుచున్నదని ఆయన తెలిపారు.

1960-61లో రు. 2,70 లక్షల ఖర్చుతో సాధారణ సహాయ తాకార్యక్రమాల క్రింద అదనపు చిన్నతరహా నీటి పారుదల పథకాలు 468 చేపట్టి నల్లగొండ జిల్లాలో రెవిన్యూ శాఖ 255 నీటి పారుదల వనరులను పూర్తి చేసింది 1961-62కు రాష్ట్ర ప్రభుత్వము చిన్నతరహా నీటి పారుదల వనరుల మరామతులకు ఒక లక్ష రూపాయలు మంజూరు చేసింది. రు. 4,50 లక్షల వ్యయముతో యీ సంవత్సరము జిల్లాపరిషత్తు వివిధసమితులు చేపట్టవలసిన 280 పనులుకాక యీ మొత్తాన్ని ప్రభుత్వము మంజూరు చేసింది. చిన్నతరహా నీటి వనరులు శీఘ్ర ఫలితాల నిస్తాయి కనుక వాటి విషయములో అధికశ్రద్ధ వహించాలని అన్ని పంచాయత్ సమితులకు జిల్లాపరిషత్తు అధ్యక్షులు ఆదేశాలిచ్చారు.

సూర్యాపేటలో వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగం

మధ్యరకపు మూసీప్రాజెక్టు క్రింద అధిక భూమి సాగుయోగ్యము చేయబడు సూర్యాపేటలో వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగాన్ని ఒక దానిని నెలకొల్పుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మంజూరు చేసింది.

ఒక అసిస్టెంట్ వ్యవసాయ ఇంజనీరు, మూడు బుల్‌డోజర్లు, ఒక గ్రేడర్, 2 ట్రాక్టర్లు, రెండు పవర్ డ్రిల్లర్లు యీ వ్యవసాయ విభాగానికై సూర్యాపేటకు చేరవేయబడినవి. ఈ సంవత్సరమే పనికూడ ప్రారంభింపబడుతుంది.

మూసీ ప్రాజెక్టు క్రింద వర్షాకాలములో 400 ఎకరాలు సాగుయోగ్యం చేయబడుతాయని, యీ భూమికి నీటి పారుదల వసతి వుంటుందని వ్యవసాయశాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

ఇరాన్ పార్లమెంటు రద్దు

టెహరాన్, మే 9

ఇరాన్ రాజు షా యీ రాత్రి ఇరాన్ పార్లమెంటు ఉభయ సభల్ని రద్దు పరచాడు.

ఈ సంవత్సరాంతానికి 2వేలవ్యాగెన్ల తయ్యారీ

నాలుగు రైల్వే వర్క్‌షాపులకు కేంద్రం ఆదేశం

మద్రాసు, మే 9

దేశంలోని నాలుగు రైల్వే వర్క్‌షాపుల్లోను 2 వేలపెట్టెలీరు వ్యాగన్లను నిర్మించాల్సిందిగా రైల్వేశాఖ ఆదేశించిందని నేడు రైల్వేలఉపమంత్రి శ్రీ ఎస్. వి రామస్వామి తెలిపారు. ఈ వ్యాగన్‌లు యీ సంవత్సరాంతానికి తయారవుతాయట. ఒక్కొక్క వ్యాగెనులో 55 టన్నుల సరుకు సరఫరా చేయవచ్చు.

ఈ వ్యాగెన్‌లు లభించిన తరువాత బొగ్గు సరఫరా పరిస్థితి ఎంతో మెరుగు కాగలదని శ్రీ రామస్వామి పేర్కొన్నారు.

బొగ్గు డిమాండు బాగా ఉన్న ప్రాంతాలలో బొగ్గు నిల్వ కేంద్రాలను ఏర్పాటుచేసి కొనుగోలుదార్లకు బొగ్గు సప్లయి చేసే బాధ్యతను రాష్ట్రాలే నిర్వహించాల్సిందిగా కేంద్రము సూచించినదని కూడా శ్రీ రామస్వామి తెలిపారు.

గ్రామాధికారుల డిమాండ్లు:

గుమస్తా వేతనాలు ఇవ్వడం సాధ్యపడదు

జమాబందీ వసూళ్లు 8కోట్లయితే శాసనవేతనాలఖర్చు 7 కోట్లు కాగలదని ప్రభుత్వ ప్రతినిధి వివరణ

హైదరాబాద్, మే 9

ప్రస్తుతం గ్రామాధికారులుగా పనిచేస్తున్న వారందరినీ గుమాస్తాల స్థాయికి తెచ్చి వారికి ఎస్. జి. ఓల వేతనాలివ్వడం సాధ్యపడక పోవచ్చునని నేడు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

భూమిశిస్తుద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే మొత్తము ఆదాయము 12కోట్లు, ఇందులో నీటి తీరువ క్రింద వసూలయ్యే నాలుగు కోట్లుకూడా కలిసిఉన్నాయి. అదిపోతే కేవలము 8 కోట్లుమాత్రమేశిస్తువసూళ్ళన్నమాట. గ్రామాధికారులకు వారు కోరిన వేతనాలు ఇచ్చేట్లయితే 7కోట్లు ఖర్చవుతుంది. అంటే గ్రామాధికారులు జమాబందీలద్వారా వసూలుచేసే శిస్తూ అంతా వారి జీతాల క్రిందే వ్యయం చేయాల్సి వస్తుందన్నమాట అని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

అధికారులు ఇంకా గ్రామాధికారుల డిమాండ్లను ఆలోచిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. రెవిన్యూ మంత్రి గ్రామాధికారుల ప్రతినిధులతో మాట్లాడి సమస్యను పరిష్కరించవచ్చునని త్వరలో పరిష్కారము సాధ్యపడుతుందని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

అల్జీరియా భవిష్యత్తు

ప్రసిడెంట్ డీగాల్ ప్రకటన

ప్యారిస్, మే 9

అల్జీరియా విప్లవవాదుల ప్రతినిధులతో ఇలియన్‌లో ఫ్రెంచిప్రభుత్వం అల్జీరియా భవిష్యత్తునుగూర్చి సమగ్రముగా చర్చించదలుస్తున్నదని ఫ్రెంచి అధ్యక్షులు చార్లెస్ డీగాల్ గతరాత్రి ప్రకటించాడు. ఫ్రాన్సుఅల్జీరియామధ్య నిర్మాణాత్మకమైన సహకారాన్ని తాము వాంఛిస్తున్నామని దీనికి పరిష్కారాన్ని సాధించగల మన్నారు.

రవీంద్రునికి బ్రిటిష్ ఆస్థానకవి జోహార్లు

లండన్, మే 9

"పరిచితుల దరిలోనూ సజీవ చైతన్యాన్ని సృష్టించేభావుకతగల అపూర్వసౌందర్యస్ఫూర్తి" గా బ్రిటిష్ పొయెట్ లారియట్ జాన్ మేస్ ఫీల్డ్ గత రాత్రి విశ్వకవి జయంత్యుత్సవంలో రవీంద్రుని నిర్వచించాడు ఆల్బర్ట్ హాల్‌లో జరిగిన సభకు సందేశంపంపుతూ మేస్ ఫీల్డ్ ఇలా అన్నాడు. "మానవజాతి హృదయాన్ని ఆర్ద్రీకరించి సమున్నతం కావించిన మరోకవి (రవీంద్రుని మించి) యీ కాలాల్లోలేడు. ప్రలోభాత్మకమైన విజ్ఞతతో పాశ్చాత్య ఖండం నుండి లభించిన మేధావి మరేశతాబ్దిలోనూ లభించడు"

ఉలెన్ మరియు రేయాన్ కట్ పీసు ముక్కలు,
పూర్తి పీసులు చిల్లరగాను టోకుగాను
సరసమైన ధరలకు, ప్రత్యేకించి వివాహాలనిమిత్తం
కొనుటకు సరికొత్తరకాలు వచ్చినవి.
ఆర్. పి. వర్మ
క్లాత్ మర్చంట్,
పత్తర్‌గట్టి హైదరాబాద్.
షరా:- వర్మ అనేపేరుతో మరోదుకాణం మాకులేదు. మీరు మా వద్దకు దయచేసే ముందు ఆర్. పి వర్మ అనే పూర్తి పేరును తప్పక చూచి రండి.

గ్రామప్రాంతాల రోడ్లపథకాలకు రు. 27.30 లక్షలు

వివిధ బ్లాకులకు చేయబడిన కేటాయింపులు: విలేఖరులగోష్ఠిలో మంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడి

హైదరాబాద్, మే 9

స్థానికాభివృద్ధి పనులు, గ్రామరోడ్ల అభివృద్ధి పథకమే కాక గ్రామ ప్రణాళికలక్రింద రోడ్లపనులను నిర్వహించు బాధ్యత 1960 ఏప్రిల్ 1నుండి జిల్లాపరిషత్తులకు అప్పగించబడిందని ప్రణాళిక, సమాచారమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడిచట విలేఖరులగోష్ఠిలో చెప్పారు.

ఆయా జిల్లాపరిషత్తులకు సంబంధించిన స్థాయిసంఘాలు రు. 15 వేల పనులమేరకు, పరిషత్తులు రు. 20 వేల పనులమేరకు మంజూరుచేయుటకు అధికారంకూడ యివ్వబడినవని ఆయన తెలిపారు. 1960-61లోగ్రామ ప్రణాళికలక్రింద గ్రాంటులు జిల్లాపరిషత్తులకు పంపకం చేయబడినవి.

ప్రభుత్వం పరిస్థితులను పరిశీలించి ప్రతిజిల్లాకు రోడ్ల నిర్మాణ అవసరాన్ని గుర్తించి రు 27.30 లక్షల పూర్తిబడ్జెట్‌ను 1961-62గ్రామప్రణాళికలందలి రోడ్లపథకాలక్రింద జిల్లావారీగా కేటాయించుటకు ప్రభుత్వం నిశ్చయించిందని మంత్రి వెల్లడించారు. ఈనిర్ణయప్రకారం ప్రతిజిల్లాకు యీ క్రింది కేటాయింపులు జరిగినవి

శ్రీ కాకళం: రు. 2 08 590. (2) విశాఖపట్నం: రు 1,9 ,180. (3) తూర్పుగోదావరి: రు. 1,77 910 (4) పశ్చిమగోదావరి: రు 1,58,870. (5) కృష్ణ: రు. 1,47,240, (6) గుంటూరు: రు. 2,14,720, (7) నెల్లూరు. రు. 1,71,780. (8) చిత్తూరు: రు. 1,58,370 (9)కడప:రు 1,10 430 (10) అనంతపూర్: రు. 1,41,100, (11) కర్నూలు: రు 1,69,370, (12) హైదరాబాద్: రు. 55,210. (13) మెదక్: రు. 98,160, (14) నల్లగొండ: రు. 1,18,560, (15) ఖమ్మం: రు. 92 02 , (16) మహబూబ్‌నగర్ రు 1,41,100. (17) ఆదిలాబాద్: రు. 92,020, (18) కరీంనగర్: రు. 1,28,880, (19) వరంగల్: రు. 1,10,430, (20) నిజామాబాద్: రు. 78,62 .

బ్లాకుల దిలిమిటేషన్ నాభారంగా తీసుకొని సహాయగ్రాంటులను బ్లాకునకు రు 6,185 చొప్పున తక్షణమే పంపకంచేసి ఆమొత్తాలను ఆయాసమితులకు మార్పుచేయాలని, సమితులు లేనిప్రాంతాల మొత్తాలను తమతో నుంచుకోవాలని జిల్లాపరిషత్తులకు వివరంగా ఆదేశాలివ్వబడుచున్నవని రెడ్డిగారన్నారు. ప్రస్తుతం కేటాయించబడిన మొత్తాలలో హరిజనులకు లాభదాయకమగు పథకాలకై 15శాతం, కొండతెగలవారికి లాభదాయకమైనవాటికై 8శాతం ఖర్చుపెట్టాలనికూడ ఆదేశాలివ్వబడినవట. "ఎచ్చటైన మంజూరు చేయవలసిన మొత్తాలు రు. 20 వేలకు మించిన మొదట ప్రభుత్వానుమతి పొందాల్సియుంటుంది. అంచనావేయబడిన ఖర్చులో ఏపనికైకూడా 60 శాతమునకు అధికంగా గ్రాంటు మంజూరుచేయకూడదు. పర్తిపనికగు ఖర్చులో ప్రజలవిరాళం 16 2/3 శాతమునకు తక్కువగా నుండకూడదు. పనులను నిర్వహించుటకు పంచాయతులకు ప్రత్యేకత యివ్వబడును" అని కూడ శ్రీరంగారెడ్డి చెప్పారు.

ఆకర్షణీయమైన నూతన స్టాకు
బనారసీ టిస్యూ మరియు బ్రాకేడ్, బనారసీ మరియు బెంగుళూరు కటాన్ సిల్క్, చాంబ్రే కాటన్
చెక్స్, స్ట్రిప్స్ మరియు ముడి సిల్క్
చీరెలు
ఫ్యాషన్స్
(A. A) పార్కులేన్ ఫోన్: 6258. సికిందరాబాద్-

డాక్టర్
ఎస్. ఎం. లుఖ్మాన్
శాస్త్ర సమ్మతమైన, కచ్చితమైన కంటి అవసరాలకు ఆంధ్ర ప్రదేశ్‌లో సుప్రసిద్ధులు.
జనతా ఆప్టీషియన్స్
ప్రొప్రైటర్: ఎస్. ఎం. లుఖ్మాన్
నిజాంషాహీరోడ్, ఫోన్: 5141
వారితో సంప్రదించండి.
శాఖ: పాత ప్రదర్శనశాల, సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఫోన్ నెం: 5277.

మహబూబాబాదు సమితి 14 స్థానాలకు తిరిగి ఎన్నికలు

మహబూబాబాద్, మే 9

సీరోళ్ళ, చింతపల్లి, ఉప్పరగూడెం, తట్టుపల్లి పంచాయత్ కమిటీల సర్పంచులు మహబూబాబాద్ సమితి సాధారణ సమావేశాల్లో వరుసగా మూడు పర్యాయాలు పాల్గొనందున మహబూబాబాద్ పంచాయత్‌సమితి అధ్యక్షులు శ్రీ రావూరి వీరయ్య వారిని సమితి సభ్యత్వమునుండి తొలగిస్తూ నోటీసు విచ్చారని తెలిసింది.

సమితి అధ్యక్షుని ఎన్నిక సందర్భమున అప్పటి కాశ్కాలికాధ్యక్షులు 10 మంది సభ్యులను తొలగించిన విషయము ఇచట గమనించదగియున్నది. ఈ పదిమంది అధ్యక్షుని ఎన్నికలో పాల్గొనలేదు.

మొత్తము యీ 14 స్థానాలకు నూతన సర్పంచ్‌లను ఎన్నుకొనుటకు నిమిత్తము జిల్లాపంచాయత్ అధికారి ఉత్తర్వులు జారీ చేశారనిగూడ తెలియుచున్నది.

వీరారంలో 8 గుడిసెలు దగ్ధం

ఇచటికి 25 కిలోమీటర్ల మేరలో గల వీరారం గ్రామములో లంబాడి వారికి చెందిన 8 గుడిసెలు ఏప్రిల్ 28న రాత్రి వేళ్ళ అగ్నిహాహుతి అయినట్లు ఇచటికి సమాచారమందింది.

మహబూబాబాదులో 1.57 అంగుళాల వర్షం

మొన్న మహబూబాబాద్‌లో 1.57 అంగుళాలవర్షం కురిసింది. ముందు వేసవిలో యీ వర్షం కొంత వరకు శీతల వాతావరణాన్ని సృష్టించిందనవచ్చు.

బర్మా కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో చైర్‌మెన్

పోలీసులు తిరుగుబాటుదార్ల ఘర్షణలో కాల్చివేత

రంగూన్, మే 9

బర్మా కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటిచైర్‌మెన్ ముఖర్జీ రంగూన్‌కు ఉత్తరముగా 120 మైళ్ళ దూరములో గల పాంగ్డె పట్టణమువద్ద తిరుగుబాటుదారులకు పోలీసు గస్తీదళానికి జరిగిన ఘర్షణలో కాల్చి చంపబడినాడు. పాంగ్డె పట్టణానికి ఈశనితల తీసుకొని తేబడిన తర్వాత అది ముఖర్జీదిగా గుర్తింపబడినది ఈశనిని సజీవముగా కాని మృతునిగా గాని పట్టుకొని వచ్చిన వారికి బర్మాప్రభుత్వం 5 వేల రూపాయల బహుమానాన్ని ప్రకటించినది. బర్మాప్రభుత్వము రూ. 20000 బహుమానాన్ని ప్రకటించిన మరో తిరుగుబాటుదారు గూడా ఈ ఘర్షణలో చనిపోయాడు.

కటాంగా సైన్యంలోని శ్వేతజాతీయులు

ఏరివేతకు సమితి సన్నాహాలు

ఎలిజబత్‌విల్లి, మే 9

కటాంగాలోని న్యుయెంజ ప్రాంతములోగల కటాంగా సైన్యంలోని శ్వేతజాతీయుల సందరిని తొలగించివేసేందుకు ఐక్యరాజ్యసమితి తగు సన్నాహాల పూర్తి చేస్తున్నది.

దక్షిణాఫ్రికా బ్రిటన్ తదితర రాజ్యాలకు చెందిన ఐరోపియన్‌లు కటాంగాసైన్యంలో ప్రత్యేకదళాలుగా ఉన్నారు.

20 కోట్ల సంవత్సరాల నాటి అగ్నిపర్వతం

మాస్కో, మే 9

వెసూవియస్ అగ్నిపర్వతంలాంటి అతి ప్రాచీన కాలపు అగ్నిపర్వతము ఒకటి ఉత్తర టెయిన్‌షాన్ పర్వత శ్రేణిలో కనుగొనబడింది ఇదిదాదాపు ఇరవై కోట్ల సంవత్సరాలక్రితం ప్రజ్వలిస్తూ ఉండినది. అది 60 చదరపుకిలోమీటర్ల విస్తీర్ణంలో సముద్ర మట్టానికి 1,087 మీటర్ల యెత్తున ఉన్నది.

అది అగ్ని పర్వతాలు ఉండే మామూలు స్వరూపంలో లేక పోవటం వల్ల ఇంతవరకు ఎవరిదృష్టినీ ఆకర్షించలేదు. పరిశోధనలు జరిగిన అనంతరమే ఆ అగ్ని పర్వత బిలం కనుగొనబడ్డది.

స్థిర సం. వైశాఖ బహుళ పంచమి రా. 2-49 పూర్వా సా. 5-33 రా. వ. 2-53 ఉ. 4-26 వరకు
(శాలివాహన శకము: 20-2-1883)
10-5-1961 బుధవారము

"అగు నీతత్త్వము సత్త్వాది గుణత్రయ వికృతి కత్య తీతంబై పూర్వ గురుత్వంబునకుం జన, విగతత్వంబునకు నెలవు విమల విచారా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
10 మే 1961
బుధవారము

రాజధానీ నగరములో మురికిపేటలు

భారత దేశములోని పెద్ద నగరాలలో హైద్రాబాదు యెన్నదగినది. ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరాలతరువాత హైద్రాబాదును పేర్కొనవలసి యుండును. ఈ నగరమును యింకను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత యెంతయో కలదు. ఆంధ్ర ప్రదేశ్ యేర్పాటు తరువాత నగరములో బహాభా పెరిగినది; నగర సౌకర్యాల అభివృద్ధి ఆవశ్యకత హెచ్చినది. ఈ సంగతులను గమనించి, హైద్రాబాదు నగర అభివృద్ధికి కృషి జరుగవలసి యుండును. ఇందుకొరకు కొక ప్రణాళిక కొంత కాలము క్రింద సిద్ధము చేయబడినదని తెలిసినది. కాని ఆ ప్రణాళిక అమలు యెప్పుడు ప్రారంభము కాగలదో తెలియదు. బృహత్తర హైద్రాబాదు నిర్మాణానికి సమగ్రమైన పథకమును అమలు చేయవలసి యుండును.

ఈ నాటికిని హైద్రాబాదు నగరమునకు మొదటితరగతి పట్టణముగా గణ్యత లభించలేదు. కొంత కాలము క్రింద ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ఒకానొక సభలో ప్రసంగించుచు, రాజధానీ నగరమును మొదటి తరగతి పట్టణాలలో చేర్చి సుందర నగరముగా రూపొందించుటకు సంపూర్ణ సహకారమును లభింపజేయగలమని ఉద్ఘాటించినారు. ఇందుకొరకు కేంద్ర ప్రభుత్వ సహకారమును గూడ సంపాదించవలసియుండును. నీటి సౌకర్యము, వెలుతురు సదుపాయము, అన్ని తరగతుల వారికి అందుబాటులో నుండు గృహనిర్మాణ పథకాల అమలుతో పాటు నగర పరిశుభ్రతను గూర్చి ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసి యుండును. కొన్ని సంవత్సరాలనుండి నగర పరిశుభ్రత దినదినము క్షీణించిపోవుచున్నది. మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు మరియు ఉద్యోగ బృందము యీ సంగతిని గమనించి తగు శ్రద్ధ తీసికొనగలరని ఆశించుచున్నాము.

హైద్రాబాదునగర వీధులలో సంచరించుచున్నప్పుడు, రాజమార్గాలు గూడ అపరిశుభ్రముగా నున్న నిదర్శనాలు యెన్ని యో కనుపించుచుండును. ఇక సందుగొందుల మాట చెప్పవలసిన అవసరమే లేదు. దీనితో పాటు మురికిపేటలు నగరములో అనేకములు కలవు. ఈ మురికిపేటలు మిక్కిలి అపరిశుభ్రముగా, దుర్గంధపూరితములుగా నుండి, యెంత మాత్రమును ప్రవేశ యోగ్యములుగా లేకపోవుట గమనించదగిన విశేషము. నూర్లకుటుంబాలు యీ మురికి పేటలలో దుర్భరమైన జీవితములను గడపుచుండుట మిక్కిలి సంతాపకరమైన సంగతి. ఈగలతో, దోమలతో, బురదగుంటలతో, అత్యంత అపరిశుభ్రముగా నుండు యీ మురికిపేటలు మిక్కిలి దుస్సహములు. మునిసిపల్ కార్పొరేషన్ యీ మురికిపేటల నిర్మూలన కొరకు సత్వర చర్యలను తీసికొనవలసి యుండును. ప్రజల ఆరోగ్యముకైన యీ మురికిపేటల ప్రభావమును కార్పొరేషన్ గుర్తించి, తగు కట్టుబాటులను చేయవలసి యుండును.

ఈ వారము మల్లేపల్లిలో మురికిపేటల నిర్మూలనము కొరకు ఉద్దేశించిన క్యాంపునకు ప్రారంభోత్సవము గావించుచు ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య గారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మురికిపేటల నిర్మూలనము కొరకు మునిసిపల్ కార్పొరేషన్‌కు పది లక్షల రూపాయల సహాయము చేసినట్లు ప్రకటించినారు. ఇందుకు ఆంధ్ర ప్రభుత్వమును అభినందించవలసి యుండును. ఈ సహాయమును మునిసిపల్ కార్పొరేషన్ చక్కగా వినియోగించుకొనగలదని ఆశించుచున్నాను. తమ ప్రసంగములో ముఖ్య మంత్రిగారు "..... మురికిపేటల నిర్మూలన తీవ్రమైన సమస్య. ప్రజా సహకారము లేనిది యీ పని సాధ్యము కాజాలదు. ఏ ప్రభుత్వమైనను యీ విషయములో తానే పూర్తి సహాయము చేయజాలదు. మురికిపేటల నిర్మూలన కార్యక్రమాలను అమలు జేయుటకు రాష్ట్ర ప్రభుత్వము మునిసిపల్ కార్పొరేషన్‌కు పది లక్షల రూపాయలను మంజూరు చేసినది" అని తెలిపినారు. మునిసిపల్ కార్పొరేషన్ యీ విషయమై నిర్ణీత పథకము ప్రకారము పని చేయగలదని ఆశించుచున్నాము. మునిసిపల్ కార్పొరేషన్ సమర్థవంతముగా ముందడుగు వేసినచో యింకను యెక్కువ సహాయము ప్రభుత్వము నుండి లభించగల అవకాశము కలదని కూడ యీసందర్భమున ముఖ్యమంత్రి గారు సూచించియున్నారు. కావున యీ విషయమై అవసరమైన కృషి సత్వరమే ప్రారంభమై సమర్థవంతముగా కొనసాగగలదని ఆశించుచున్నాము.

దక్షిణాఫ్రికా రిపబ్లిక్ వ్యతిరేక ఉద్యమం

పాల్గొన కేప్‌టౌన్ ముస్లింల నిర్ణయం

కేప్‌టౌన్, మే 9

దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌గా మారనుండటంపై దేశవ్యాప్తంగా జరుపబడుతున్న అధికేషణ సమ్మెలో కేప్‌టౌన్ రాష్ట్రంలోని 70 వేల ముస్లింలు పాల్గొనడానికి నిర్ణయించారు. ఇంతవరకు దక్షిణాఫ్రికాలోని ముస్లింలు రాజకీయాల జోలికి వచ్చేవారుకాదు. ఇప్పుడు వారు గూడా ఈ ఉద్యమంలోనికి దిగుతుండటం పేర్కొనదగిన విశేషం.

ముస్లిం యువకుడు? నాయర్ వధువు

ఎర్నాకులం, మే 9

అఖిల కేరళ అంతర్ వివాహ సంఘం టాగూరు శతజయంత్యుత్సవారిలో ఒక భాగంగా ఒక నాయర్ వధువు ముస్లింవరుని వివాహం జరిపింది. ఈవధువు,వరుడు ఇరువురుఉపాధ్యాయులు.

భారతకమ్యూనిస్టులు విదేశీ ఏజంట్లు

ఎప్పుడూ చైనా పొగడ్తేకాని మనదేశాన్నిగూర్చి ఒక్క మంచిమాటనైనా చెప్పరని కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

బెంగ్లూర్, మే 9

భారత కమ్యూనిస్టులు విదేశీఏజెంట్లని భారత కమ్యూనిస్టుపార్టీఅంతర్జాతీయ కమ్యూనిజంశాఖఅని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీఎస్. నంజీవరెడ్డి వర్ణించారు.

ఇక్కడికి 60 మైళ్ళ దూరంలోగల కోలార్ బంగారు గనుల కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ అధ్యక్షులు భారత కమ్యూనిస్టులకు ఎప్పటికీ చైనా విజయాలను పొగడటంతోనే సరిపోతున్నదని తమ దేశం గూర్చి ఒక్క మంచిమాటైనా చెప్పిన పాపానపోరని అన్నారు.

చైనా వేల చదరపుమైళ్ల భారత భూభాగాన్ని ఆక్రమించింది. బలమైన కమ్యూనిస్టు మిత్రులు చైనాను ఖండిచడంపోయి దానిని పొగడ్తున్నారు. మన దేశంలో ఎక్కడానికి వండించే వంటకంచే చైనాలో రిక్షాలు ఎక్కువ వండిస్తున్నారని భారత కమ్యూనిస్టులు చెప్పేవారు. ఇప్పుడో చైనాలో తిండికొరత ఏర్పడినట్లుల వార్తలు వస్తున్నాయి. చైనాలో రోజుకు మనిషిఒక్కంటికి 2 ఔన్సుల రేషన్ ఇస్తున్నారట. లక్షలాదిజనులు ఆకలిబాధకు అలమటించి చనిపోతున్నారు.బలమైన భారతదేశం సాధిస్తున్న అభివృద్ధిని గూర్చి మన కమ్యూనిస్టులు ఏమీ చెప్పడంలేదు అని శ్రీనంజీవరెడ్డి తెలిపారు.

వృద్ధాప్య నివారణకు మందు

మాస్కో, మే 9

జార్జియా విజ్ఞానశాస్త్ర వేత్తలు వృద్ధాప్య నివారణకు తోడ్పడే విటమిన్ "పి" మందును తయారుచేసి ఒక కొత్తపద్ధతిని కనిపెట్టారు.

అమెరికాలో విటమిన్ "పి" మందును నిమ్మజాతికి చెందిన పండ్ల నుండి తయారుచేస్తారు. ఇతర దేశాల్లో ఇందుకు వేరేవస్తువులు వాడుతున్నారు.

జార్జియా విజ్ఞాన శాస్త్రవేత్తలు రూపొందించిన యీ కొత్తపద్ధతిప్రకారం విటమిన్ "పి" మందు కీఫెయిన్ పొట్టునుండి తయారు చేయబడుతున్నది.

విదేశాలలో తయారుచేయబడుతున్న విటమిన్ "పి" మందు కంటే యీకొత్తరకం సోలియట్ మందు చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు పరిశోధనలవల్ల వ్యక్తమయింది.

ఆఫ్రికన్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం

లైబీరియా అధ్యక్షునిచే ప్రారంభోత్సవం

మొన్రోవియా, మే 9

స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాలు ఆఫ్రికా ఖండంలోని ఇతర ప్రాంతాలలో నివసించే తమ సోదర ప్రజానీకం ప్రయోజనాల పరిరక్షణకు సర్వవిధాలా తోడ్పడగలవని ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశాన్ని ప్రారంభిస్తూ లైబీరియా అధ్యక్షులు ప్రసిడెంట్ విలియమ్ ట్యూబ్‌మాన్ పేర్కొన్నారు.

ఆఫ్రికా స్వతంత్ర రాజ్యాల ప్రజలలో మూడింట రెండు వంతుల మందికి ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులు సోదర ప్రజలకు వారి అండన శాముఉన్నటుల విశదంచేయ్యాలనివారు తమ హక్కులకై జరిపే పోరాటంలో వంటరిగా వదల బడరని స్పష్టపరచాలని కోరారు.

విలియమ్ ట్యూబ్‌మాన్ ఐక్యరాజ్య సమితిపట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. అదే ప్రపంచంలోని వివిధ జాతుల సన్నిహితంగా ఉంచగల సంస్థ అని సూచించారు.

రవీంద్రునికి లోకసభ స్పీకర్ జోహార్లు

న్యూఢిల్లీ, మే 9

మద్యనిషేధ బిల్లును చర్చించడానికి పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశం నేడు ప్రారంభమైనప్పుడు స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ రవీంద్రనాథ టాగూరుకు జోహార్లు అర్పించారు.

నిన్న రవీంద్రుని జన్మదినమని ఆ సందర్భంగా పార్లమెంటు సమావేశం జరుగనందున అప్పుడు శ్రద్ధాంజలి ఘటించడానికి వీలులేక పోయిందని భారత సాంస్కృతిక కీర్తి ప్రతిష్ఠలను ఉత్తుంగా శిఖరానికి తీసుకొని వెళ్ళిన రవీంద్రుడు అందరికి వరమపూజ్యుడని ప్రస్తుతించారు.

రాజకీయ పక్షాల ఎన్నికల సన్నాహాలు

విజయవాడ, మే 9

కాంగ్రెసువారు అప్పుడే పరిశీలకులను నియమించి ఎక్కడ ఎవర్ని నియమించాలో సిఫార్సు జేయమని ఎన్నికలకు సన్నాహాలు జరుపుతున్నారో అలాగే కమ్యూనిస్టులూ, జనసంఘంవారు ఈ జిల్లాలలో తమ తమ ప్రయత్నాలలో వున్నారు.

కృష్ణాజిల్లాలో అవనిగడ్డ 2 సీట్లూ ఇప్పుడు కాంగ్రెసువే, బందరు పెడన, గుడివాడ విజయవాడ. కంకిపాడు ఉయ్యూరు, నూజివీడు. కంచికచర్ల, తిరువూరు, కైకలూరు కాంగ్రెసువే, నందిగామ కమ్యూనిస్టుది. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అక్కడ శాసన సభ్యుడుగా వున్నారు. గన్నవరంలో శ్రీ సుందరయ్య వున్నారు.

జనసంఘం వారికి ఈ జిల్లాలో పోయినసారి బలంలేకపోయినా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మళ్ళీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. వారు విజయవాడలోనూ, గుడివాడ, అవనిగడ్డ, బందరు, కైకలూరు, నందిగామలలో పోటీ చేయడం ఖాయం.

ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం వెలకు 10 రోజులు ఈ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆయన గన్నవరం, విజయవాడ, బందరులలో తన అభ్యర్థులను పెట్టవచ్చును, మంగళగిరిలో శ్రీమతి కమములరంగమ్మ రెడ్డి ప్రజాపార్టీ అభ్యర్థినిగా పోటీచేయవచ్చునని తెలుస్తున్నది. గుంటూరులో కూడా ప్రజాపార్టీ పోటీ చేయవచ్చును.

ప్రజాపార్టీ ఆంధ్రప్రదేశ్‌లో 100 స్థానాలకు అభ్యర్థులను నిలుపుతుందని శ్రీ విశ్వనాథం చెప్పారు.

పోతే కమ్యూనిస్టులు ఇటీవల తమ అఖిల భారత స్థాయీ సభలద్వారా కొంత పలుకుబడిని ప్రోగుచేసుకుందామని తీవ్రంగా ప్రయత్నించి దెబ్బతిన్నారు. అయినా వచ్చే ఎన్నికలలో వారు తమ ఓట్లు ఇతర పార్టీలవలె చీలిపోవు అనే ధైర్యంతో ప్రతిపోటీ పోటీ చేస్తారు. అప్పుడే కొందరు నాయకులు ఎన్నికల సన్నాహాలలో వున్నారు కూడాను.

విశాలాంధ్ర ప్రధాన సంపాదకులుగా మూడేండ్లు నిర్వహించిన శ్రీ మోటూరి హనుమంతరావు తమ రాజీనామాను దాఖలుచేశారు. ఆమోదించబడింది కూడాను. ఈయన రాజీనామాకు గల కారణాలు ఎవరెన్ని చెప్పినా రేపల్లెలో పోటీ చేయడానికి అనుకూలముగా తన పదవీ భాధ్యతలను వదిలిపెట్టారని తెలుస్తుంది.

అలాగే తక్కిన అగ్రనాయకులూ ఫోటా నాయకులూ తమతమ సన్నాహాలు చేసుకుంటున్నారు.

మరి కాంగ్రెసువాడులో? స్వతంత్ర పార్టీ ఇంకా ఎలాంటి చప్పుడూ చేయడంలేదు. మరి కాంగ్రెసు వాడులు కూడా తమ తమ సన్నాహాలలో వున్నారు. అయితే అధికార వర్గం, ఐక్య సంఘటన సంఘటిత పడితేనే తప్ప వారిని గురించి వ్రాయటానికి వీలులేదు. పైగా ఈ ప్రాంతాలలో చాలామంది వయస్సు ముదిరినవారు శాసనసభ్యులుగా వున్నారు. వారు తమ పదవులను వదిలిపెడ్తారో లేదో తెలియదు, వారు వదిలితే సరైన యువకులు లభ్యం కావాలికూడాను.

శాంతినికేతనకు ప్రధాని నెహ్రూ రాక

శాంతినికేతన్, మే 9

కలకత్తానుండి నేటి ఉదయము ప్రధాని నెహ్రూ ఇక్కడికి వచ్చారు. బోలాపూర్ రైల్వేస్టేషన్‌వద్ద విశ్వభారతి విశ్వవిద్యాలయఉపాధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. దాస్ వీరికి స్వాగతం చెప్పారు. ఇక్కడ ఒకరోజు ఉన్నతరువాత రేపు ఉదయము విమానం ద్వారా ఢిల్లీకి వెళ్ళుతారు.

శాంతినికేతనుకు ఉపరాష్ట్రపతి రాక

శాంతినికేతన్, మే 9

ఢిల్లీనుండి నేటిరాత్రి భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇక్కడికి వచ్చారు. ఇక్కడికి 28 మైళ్ళ దూరంలోగల పనాగర్ విమానాశ్రయంలో శ్రీ రాధాకృష్ణన్ విమానం ఆగింది. విశ్వభారతి వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎస్. ఆర్. దాస్ ఈ విశ్వవిద్యాలయ ఇతర అధికారులు ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

తెలుగు-హిందీ సాహిత్య పరిషత్తు

తెలుగుతరగతులప్రారంభోత్సవం

హైద్రాబాద్, మే 9

మే 8 వ తేది సోమవారంసాయంత్రం 7-30 గంటలకు మరాఠీ గ్రంథ సంగ్రహాలయం, హైద్రాబాదులో శ్రీ ఆర్. యం. జోషీగారి అధ్యక్షతను తెలుగు తరగతుల ప్రారంభోత్సవం జయప్రదంగా జరిగినది. తెలుగు హిందీ సాహిత్య పరిషత్తు సమావేశకర్త శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారు పరిషత్తు ఆశయాలను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాతృభాషగాని హరికంఠరికి తెలుగును నేర్పించుట, హిందీ ప్రచారమునకు తోడ్పడుట, హిందీ తెలుగు సాహిత్యములలోని ఉత్తమ కృతులను ఆ రెండు భాషలలో అనువదింపజేసి ప్రచురించుట పరిషత్తు ఆశయమనిరి. పరిషత్తు మరాఠీవారి ఉపయోగం కొరకు మరాఠీ గ్రంథ సంగ్రహాలయములో ఈ తరగతులను ప్రారంభిస్తున్నదనిరి. ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు తరగతులను ప్రారంభిస్తూ-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భాషావిషయకముగా అనుసరించనున్న విధానాన్ని వివరించిరి. హిందీ భారత జాతీయ భాష. దానిని మహాత్మా గాంధిగారు భారత దేశమందంతటా ప్రచారం గావించిరి. అందుకు మన దేశంలో వివిధ సంస్థలు ఏర్పడి పని జేస్తున్నవి. అమెరికాలో ఇంగ్లీషు రాజభాష. కాని అది వారికి విదేశభాష గాదు. మనకు ఇంగ్లీషు విదేశభాష. ఇంగ్లీషువారి పరిపాలనవలన అది మనదేశంలో వ్యాప్తి చెందింది. అయితే చిరకాలం మనం ఇంగ్లీషును రాజభాషగా స్వీకరించడానికి వీలు లేదు. అది మన జాతికి అవమానకరమయిన విషయం. ప్రస్తుతము మన దేశంలో భాషప్రాతిపదికమీద భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడి వున్నవి. ప్రాంతాలలో ప్రాంతీయభాషలు రాజభాషలు కాగలవు. కోర్టుల్లో వలెనే శాసన సభలలో గూడా ప్రజలు వకీళ్ళను పెట్టి తమ కష్ట నిష్ఠురాలను చెప్పించుకొంటారా? అది జరిగే పని గాదు. ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో చాలా మంది పిఠ్యులు తెలుగులోనే మాట్లాడుతున్నారు. మంత్రులు చాలామంది తెలుగులోనే జవాబులు చెప్పుతున్నారు. ఆవిధముగా ఆయా ప్రాంతాలలోని శాసన సభకార్యకలాపాలు ఆయాప్రాంతీయ భాషలలో జరిగినప్పుడే నిజమయిన ప్రజాస్వామ్యం ఏర్పడగలదు. చట్టసంబంధమైన కొన్ని ఆటంకాలు తొలగగానే ఆంధ్ర ప్రదేశంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, విద్యా సంస్థలలో ప్రభుత్వ కచేరీలలో తెలుగు ప్రధాన స్థానం వహించి తీరుతుంది. హిందీ రానివారు అఖిల భారత వ్యవహారాలలో ఏవిధంగా వెనుకబడగలరో అదే విధముగా తెలుగు రానివారు తెలుగు దేశములో వెనుకబడిపోగలరు. అల్పసంఖ్యాకవర్గాలవారికి భాషాగతమైన రక్షణలు లభించివా తెలుగు రాకపోయినవారికి ప్రభుత్వపు ఉద్యోగాల్లో సరియయిన అవకాశం దొరుకుతుందని భావించగూడదు. ఆంధ్రప్రదేశంలో నివసించేవారు వారు ఏభాష మాట్లాడే వారయినా ఆంధ్రుల క్రిందనే లెఖ్ఖ. వారికి న్యాయంజరుగడానికి వారంతా ఆంధ్ర ప్రదేశపు ప్రభుత్వభాష అయిన తెలుగును నేర్చుకొని తీరాలి. ఆంధ్ర ప్రదేశంలో మూడు లక్షల మంది మరాఠీవారున్నారని వింటున్నాను. వారందర్నూ మరాఠీని అభ్యసిస్తూనే తెలుగును గూడా నేర్చుకోవాలి. తెలుగు-హిందీ సాహిత్యపరిషత్తువారు ప్రారంభించిన ఈపనిని నేను అభినందిస్తున్నాను. వీరు ప్రారంభించిన పని నాకెంతో సంతోషాన్ని కలిగిస్తున్నది. ఈ పరిషత్తులో అల్పసంఖ్యాక భాషల వారందరూ ఉన్నారు. వారుప్రేమభావంతో ఈకృషిని ప్రారంభించారు. వారికందరికీ నా అభినందనలు. ఆంధ్ర ప్రదేశంలో నివసించే హిందీవారు గూడా తమకేదో ఆధిక్యం ఉన్నదని భావించక తప్పక తెలుగును నేర్చుకొని పురోగమించవలెనని నేనుకోరుతున్నాను. హిందీ రాజభాష అయినంతమాత్రంచేత ఆంధ్ర ప్రదేశంలో హిందీవారికి ప్రత్యేక సదుపాయాలు కలిగేదేమీ లేదు అంటూ తెలుగుతరగతులకు జయ జయ ధ్వానాల మధ్య ప్రారంభోత్సవం గావించిరి. శ్రీరామకృష్ణ ధూత్‌గారు హిందీవారు పజాన మాట్లాడుతూ పరిషత్తు శ్లాఘనీయమైన కృషిని ప్రారంభించినదని దానికి ప్రజలంతా చేయూతనివ్వవలెనని కోరిరి. ప్రతిదినం తెలుగు తరగతులు సాయంత్రం 7 గంటల నుండి జరుగగలవనిరి.

"అపూ ప్రపంచం" యెడ ఆస్ట్రేలియాలో ఆసక్తి

మెల్బోర్న్, మే 9

భారతీయ చలనచిత్రం "అపూ ప్రపంచం" ఆస్ట్రేలియాలో అధిక ఆసక్తిని కలిగించుచున్నది. ఇచటి విమర్శకులు యీ చిత్రాన్ని మిక్కిలి కొనియాడారు.

అభివృద్ధి లోపదేశాలసాంఘిక ఆర్థిక పరిస్థితుల సర్వే

పిల్లల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమివ్వాలని యునిసెఫ్ అధ్యక్షుని వివరణ

ఐక్యరాజ్యసమితి, మే 9

నేడు ప్రచురించబడిన ఐక్యరాజ్యసమితి సర్వే నివేదికలో భారత దేశంలో ఆహారఆరోగ్యవిషయాలతో పాటు విద్యా సాంఘిక సమస్యలకు గూడా అత్యంతప్రాధాన్యమున్నదని భారతీయ పాఠశాలలకు ఉపాధ్యాయుల కొరతఉన్నందున ఈరంగాలలో అభివృద్ధికి ఆటంకాలు అవరోధాలు ఉన్నాయని పేర్కొనబడినది.

ఇండోనీషియా పరిస్థితిపై ఈనివేదికలో రానున్న పదిసంవత్సరాలలో ప్రస్తుతపరిస్థితులు అభివృద్ధిచెందక పోయినచో ఆహారలోపాలవల్ల సంవత్సరంలోపు పిల్లలు 50 లక్షల మంది మృత్యువాత పడగలరని సూచింపబడింది. యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మారిస్ పాటె పెక్కుప్రభుత్వాలు ఈసర్వేకు తోడ్పడివాయని తెలిపారు. అభివృద్ధి లోపదేశాలు ఆర్థిక సాంఘిక రంగాలలో బలాన్ని పూరించుకొనడానికి కృషిచేయడం పిల్లలపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని కోరారు.

దేశరక్షణకై ప్రభుత్వంతో ప్రజలు సంపూర్ణంగా సహకరించాలి

సికింద్రాబాద్ ఆర్యసమాజ్ 60వ వార్షికోత్సవంలో వలువూరి అభ్యర్థన

సికింద్రాబాద్, మే 9

చైనా దురాక్రమణదృష్ట్యా దేశరక్షణకై భారతప్రజలు ప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరించాలని సికింద్రాబాద్ ఆర్యసమాజ్ 60వవార్షికోత్సవ సందర్భంగా జాతీయరక్షణ సదస్సులో పెక్కుమంది వక్తలు అభ్యర్థించారు.

సికింద్రాబాద్ హిందీ విద్యాలయ ఉన్నత పాఠశాలలో జరిగిన యీసదస్సునకు ఉత్తరప్రదేశ్ అటవీశాఖ మంత్రి శ్రీ అల్గురాయ్‌శాస్త్రి అధ్యక్షత వహించారు.

పండిత్ కున్వర్ సుఖ్‌లాల్ (మధుర) ఉపన్యసిస్తూ భారతదేశమెన్నో విప్లవాల నెదుర్కొన్నదని, అన్ని సందర్భాల్లో ప్రజలు తమ ధైర్యాన్ని కోల్పోకుండా యుండగలిగారని, ప్రజలకు ధైర్యము చెప్పేందుకై శ్రీ నెహ్రూ, శ్రీ మీనన్ శాము శత్రువులను ధైర్యముతో యెదుర్కోగలమని అంటున్నారని, హామీమాటలవల్ల ప్రజలు కొంతవరకు ధైర్యముకలిగియున్నారని,కాంగ్రెస్ నేడు జాతిరక్షణకై యేచర్యలు తీసుకునుచున్నా అని ప్రత్యర్థుల విమర్శల వల్లనేనని అన్నారు.

"భారత ప్రాచీనసంప్రదాయాను సారం శత్రువును క్షమించరాదు. వేదాలుకూడ అవిషయాన్నే బలపరుస్తాయి. ఆర్యసమాజ్ 10 మూలసూత్రాలలో నొకటి శత్రువుపై దయచూప కూడదంటుంది" అని ఆయన అన్నారు.

దేశరక్షణకై పురుషులతో స్త్రీలు గూడ చేయి కలుపుటకు సిద్ధంగా నున్నారని శ్రీమతి సుశీలాదేవివిద్యాలంకృత తెలిపింది.

పండిత్ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి మాట్లాడుచు "ఎత్తయిన పర్వతాలవల్ల భారతసరిహద్దులు సదా భద్రంగానే యుంటూవచ్చినవి. కాని నేడు యిట్టి భద్రతకు ప్రమాదముంది. చైనీయులు 50 వేల మైళ్ళ మన భూభాగాన్ని వశపరుచుకున్నారు. ఈ దురాక్రమణ భారతనాయకులతప్పుడు విధాన ఫలితమే అనవచ్చు. పాకిస్తాన్ కూడ భారతదేశము యెడల వెడుగా ప్రవర్తించుటకు అట్టివిధానమే కారణము. శ్రీ నెహ్రూ యీమధ్య పాకిస్తాన్‌ను దర్శించినపుడు మూడు నదులనుండి నీటిని సరఫరాచేయుట కంగీకరించారు. కాని ఆయన ఢిల్లీకి చేరకమునుపే అయూబ్‌ఖాన్ తిరిగి కాశ్మీర్ విషయంలో పాతపాటే పాడారు" అని అన్నారు.

హైద్రాబాద్ ఆర్యసమాజ్ విషయం ప్రస్తావించి ఆర్యసమాజ్ చేసిన పనులవల్లనే హైద్రాబాద్ రాష్ట్రాన్ని రజాకార్లనుండి కేంద్రం కిరోజుల్లో వశపరచుకోగలిగిందని, కాని నేడు తిరిగి అదే రజాకార్ ఉద్యమం ఇత్తెహాదుల్ ముసల్మీన్ పేర తలెత్తుచున్నదని, ఇదంతా కాంగ్రెస్ అనుసరిస్తున్న తప్పుడువిధాన ఫలితమేనని, యీ మజ్లిస్ ఒకరోజు దేశానికి అరిష్టకారి కాగలదని శ్రీశాస్త్రి హెచ్చరించారు. మజ్లిస్ వంటి సంస్థలు ఉద్యమాలు ఆరంభించుటవల్ల ఆర్యసమాజ్ తిరిగి రంగంలోకిరావలసివస్తున్నదనిఆయనన్నారు

అంతరంగికకలహాలు అన్నిటికన్నా అధిక

పాలపుంత రహస్యం

కొత్త అమెరికన్ ఉపగ్రహంచే పరిశీలన

వాషింగ్టన్, మే 9

అమెరికా తాజాగా అంతరిక్షములోకి పంపిన పదకొండవ ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహం పాలపుంతలోని నక్షత్రములను గురించి పరిశీలన జరుపుతున్నది. ఇందుకోసమని ఉపగ్రహాన్ని ప్రయోగించటం ఇదే మొదటిసారి. దీనిలో అంతరిక్ష పరిశీలనకు ఉపయోగించే దూరదర్శిని పరికరం అమర్చి ఉన్నది.

ఈ ఖగోళశాస్త్ర పరిశోధన ఉపగ్రహం బరువు 85 పౌనులు. గురువారం (ఏప్రిల్ 27) నాడు ఉదయం థాల్లు అంచెల జూనో రాకెట్ యీ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి తీసుకుపోయి అండాకార మార్గంలో ప్రదక్షిణాలు చేసేలాగా వదలిపెట్టింది.

ప్రపంచం అంతటా మిస్టీరియస్ పదార్థానికి చెందిన భూతల కేంద్రములు యీ ఉపగ్రహంనుంచి రేడియో సంకేతాలను అందుకొంటున్నవి. వీటినిబట్టి యీ కొత్త ఉపగ్రహం కాగా క్రిందికి వచ్చినప్పుడు భూమికి 810 మైళ్ళ దూరం. కాగా పైకి వెళ్ళినప్పుడు 1,110 మైళ్ళ దూరం ఉండేలాగా ప్రదక్షిణాలు చేస్తున్నట్టు తేలుతున్నది అనీ, దీని ప్రయోక్తలైన కాసా సంస్థ తాలూకు శాస్త్రవేత్తలు చెప్పారు.

ఈ పదకొండవ ఎక్స్‌ప్లోరర్ అమెరికాలో 1961 లో ప్రయోగించిన కృత్రిమ ఉపగ్రహాలలో ఎత్తుమీదట్టి. అంతరిక్ష యుగోదయము అయినప్పటినుంచి ఇంతవరకు అమెరికా దీనితో కల్పుకాని పెంత్తము 41 కృత్రిమ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించింది.

కాసా సంస్థ తాలూకు అంతరిక్ష నిధిని కార్యక్రమాల విభాగం అధిపతి డాక్టర్ హాన్స్ రోమెర్, ఈ ఉపగ్రహంలోని టెలిమీటరు పరికరాలు క్రమబద్ధంగా పని చేస్తున్నట్టు చెప్పింది: దూరదర్శిని (టెలిస్కోప్) అది పని చేస్తున్నదీ, లేనిదీ తెలుసుకొనటానికి ఉపగ్రహాన్ని సాంకేతిక ఆదేశాలు ఇవ్వబడుతున్నట్లుకూడా ఆమె తెలిపింది. ఈ ఉపగ్రహం 6 నెలలు మొదలు సంవత్సరం వరకు యోగ్యకరంగా పని చేయవచ్చునని అనుకొంటున్నట్లు ఆమె చెప్పింది:

ఈ ఉపగ్రహంలో అమర్చిన టెలిస్కోప్ (దూరదర్శిని) పాలపుంతలో ఎంతో దూరదూరాన ఉన్న నక్షత్రముల నుంచి గామా కిరణాలను స్వీకరించగలదు. ఇంకా దూరపు కాస్మిక్ ప్రోటాన్‌లనుంచి కూడా అది కిరణాలను స్వీకరించగలదు. ఈ గామా కిరణాలు ఎప్పుడూ భూమిమీదకు రావు. రేడియో టెలివిజన్ తరంగాలను బోలిన కంటికి కనపడని ఎలెక్ట్రోమాగ్నెటిక్ శక్తి తరంగాలను "గామా" కిరణాలంటారు. ఖగోళ శాస్త్రజ్ఞులకు యీ కిరణాలు ఎంతో కుతూహలకరమైనవి. ఇవి "మృతి చెందే" నక్షత్రాల నుంచి అంతరిక్షంలో పడే రేడియో ధార్మిక పదార్థాలనుంచి వెలువడుతున్నట్లు శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. కనుక వీటి సమాచారము తెలిస్తే, నక్షత్రాల పుట్టుపూర్వోత్తర వృత్తాంతం తెలియవచ్చును. ఈ గామా కిరణాలు సరళ రేఖలో పయనిస్తుంటవి. అంతరిక్ష అయస్కాంత క్షేత్రాల కాకిడికి లోంగి వంగిపోయేవి కావు. కనుక అవి ఎక్కడినుంచి బయలుదేరింది తెలుసుకోవటం తేలిక.

ఈ కొత్త అమెరికన్ ఉపగ్రహం భూగోళం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూనే నిమిషానికి పది సార్లు పిల్లి మొగ్గలు వేస్తుండేటట్లు రూపొందించబడింది. ఇందువల్ల దానిలోని దూరదర్శిని భ్రమి 4 సెకండ్ల కొకసారి చుట్టూరా ఉండే అంతరిక్ష ప్రాంతమును పరిశీలించటానికి వీలు కల్గుతుంది. ఈ దూరదర్శిని రెండడుగుల పొడవుగల ఎనిమిది ముఖాల అల్యూమినియమ్ పెట్టెలో ఉంటుంది. ఈ పెట్టెకు కాలుగు వైపుల సౌర విద్యుద్ఘటాలతో కప్పి ఉంటుంది. ఇవి జనింప చేసే విద్యుచ్ఛక్తితో ఉపగ్రహంలోని రెండు ట్రాన్సిస్టర్లు పని చేస్తుంటవి! ఒక పలుచని అల్యూమినమ్ ఉల్కారజనువల్ల ప్రమాదము జరుగకుండా కాపాడుతుంటుంది. ఈ రేకును భూతల కేంద్ర నుంచి కావాలన్నప్పుడు తెరుచుకు నేట్టు, మూసుకు నేట్టు చేయవచ్చును.

సూర్య కాంతికీ, భూమిమీద పడి ప్రతిబింబించే కాంతికి అనుగుణంగా పని చేసే "సెన్సర్లు" ఫలా కాపైములో టెలిస్కోప్ ఏ ముఖంగా ఉందో భూతల కేంద్రంలో ఉన్న శాస్త్రవేత్తలకు చెబుతుంటవి. మరొక సెట్టు "సెన్సర్లు" ఉపగ్రహపు ఉష్ణోగ్రతలను కొలుస్తుంటవి.

"పూర్వకాలపు పీఠిలాంతరయ ఆకారంలో" ఈ ఉపగ్రహం ఉంటుందని కాసా శాస్త్రవేత్తలు అన్నారు. ఇంతవరకు ప్రయోగించిన ఏ ఉపగ్రహంవలెగాకుండా ఈ కొత్త దానిలో టెలిస్కోప్ అమర్చిన అల్యూమినమ్ పెట్టెను 20 న్నర అంగుళాల పొడవు, ఆరంగుళాల వ్యాసపరిమాణంగల అల్యూమినం కడ్డీమీదబిగించారు.

జూనో రాకెట్‌లోని నాల్గవ అంచె ఉపగ్రహంతోపాటే ఉండి ట్రాన్సిస్టరింగ్ ఎంటెనాగా పని చేస్తుంది, టెలిస్కోప్ పిల్లిమొగ్గను వేయటానికి కావలసిన నిడివి, సడలింపులను కూడా ఇది చేకూరుస్తున్నది. కాలిపోయిన కాల్గవ అంచె 12.8 పౌనులు బరువుంటుంది,

దీనికి ముందు మార్చి 25న ప్రయోగించిన పదవ ఎక్స్‌ప్లోరర్ భూమికి 1,207,000 మైళ్ళ దూరాన ఉన్న అంతరిక్ష ఆయస్కాంత క్షేత్రాలను కనిపెట్టింది. సూర్యుని నుంచి సౌర వాయువులు వస్తుంటవనికూడా అది కనిపెట్టింది. ఈ గాడ్పులు సౌర జ్వాలలు రేగినప్పుడే సౌర అయస్కాంత క్షేత్రాన్ని భూమివరకు, ఇంకా దూరంకూడా తీసుకురాగలిగినంత బలమైనవట.

యాగర్లపల్లి గ్రామాలయ నూతన భవన ప్రారంభోత్సవం

పిఠ్ఠాపుర, మే 9

తాడేపల్లిగూడెం శివారు యాగర్లపల్లి హరిజనులు స్వయం కృషితో-శ్రమదానంతో స్థానిక హరిజన ప్రముఖులైన శ్రీ ఊడిముడి నంజేశ్వరరావు శ్రీ ఉనురుమర్తి రామయ్యల అధ్వర్యమున సుమారు రు. 2000/- వ్యయంతో నిర్మించుకున్న గ్రామాలయమును ఆంధ్ర యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ నిర్మాణమునకు జిల్లా హరిజన సేవక సంఘంవారు రు. 850/- విరాళంగా యిచ్చినారు. కొందరు స్థానిక పెద్దలు కూడా ఆర్థిక సహకారం చేశారు. ఈ గ్రామాలయంలో వార్తా పత్రికలు వగైరా తెప్పించి పఠనాలయం నిర్వహించడం ద్వారా మద్య-భజనలు-బుర్రకథలు-నాటకాలు ఏర్పాటు చేయడంద్వారా హరిజనులకు వినోద-విజ్ఞానాలు సమకూర్చడమేగాక చిరకాలంగా వ్యాపించియున్న తరతరాల దురభ్యాసములనుండి హరిజనుల దృష్టి మళ్ళించి-ఉత్తమ సాంఘిక వాతావరణం సృష్టించడానికి కృషి చేయనున్నామని స్థానిక హరిజన ప్రముఖులు వాగ్దానం చేశారు.

సాదుల్లాపురం పాఠశాల ప్రారంభోత్సవము

సాదుల్లాపురం, మే 9

సాదుల్లాపురం పాఠశాల ప్రారంభోత్సవము సర్వాపూర్ సమితి అధ్యక్షులు శ్రీ జగన్నాథరావుచే ఏప్రిల్ 24 న జరిగినది. సర్పంచు వెంకటేశం ప్రతినిధులనాహ్వానించిరి. సమితి విద్యా శాఖాధికారి మాట్లాడుతూ ప్రజాళికల దిగ్విజయం ప్రజలపై ఆధారపడియున్నదన్నారు. ప్రజలు ఉత్సాహముతో ముందుకొచ్చి కృషి సలుపనిదే విద్యారంగము నందభివృద్ధి కాజాలదన్నారు. కాడిపల్లి బ్లాకు బి. డి. ఓ. శ్రీ రఘురామ్ మాట్లాడుతూ సాదుల్లాపురం ప్రజలు ముందడుగువేసి పరిమిత కాలములో భవన నిర్మాణము కావించి చూపుటకు ప్రజల చైతన్యానికి సాందియని నుడివిరి సమితి అధ్యక్షులు శ్రీ జగన్నాథరావు సాదుల్లాపురం వాసులను సన్మానము ప్రముఖుల కృషిని ప్రశంసించిరి. నిర్బంధ విద్యా ప్రచారమునకు కూడ సాదుల్లాపురంలోనే ప్రారంభోత్సవము చేస్తున్నట్లు నుడివిరి.

కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘం

కర్నూలు, మే 9

కర్నూలుజిల్లా ఉపాధ్యాయసంఘ సభ్యులు కన్వీనరు శ్రీ జి. వి. చెన్నారెడ్డి అధ్యక్షతన సమావేశమై క్రింది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు?

అధ్యక్షులు శ్రీ జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీమతి పి. వనజాక్షి, శ్రీ జి. అబ్రహాం, శ్రీ ఎస్. మస్తాన్ సాహెబ్, కార్యదర్శి శ్రీ జి. వి. చెన్నారెడ్డి, సహాయ కార్యదర్శి, శ్రీ బి. లక్ష్మన్న, కోశాధికారి శ్రీ జి. నరసింహులు, సభ్యులు శ్రీ బి. జె. క్యాసుల్ యం అబ్దుల్ రసూల్.

సహకారసంఘాలవల్ల ప్రయోజనం పొందాలి

పేరాలలో చేనేత వసతివాడను ప్రారంభిస్తూ రిజిస్ట్రార్ ఉద్బోధ

పేరాల, మే 9

పేరాల చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి విక్రయ సంఘం వసతివాడ ప్రవేశోత్సవము ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరం నాయుచే ఏప్రిల్ 27న జరుపబడింది.

చీరాల పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ వడ్డె నాగేశ్వరరావు జండా ప్రతిష్ఠాపన గావించారు. అనంతరం జరిగిన బహిరంగసభకు శ్రీ ప్రకడకోటయ్య (ఎం. ఎల్. ఏ) అధ్యక్షత వహించారు. సొసైటి పక్షాన ప్రెసిడెంటు శ్రీ కార్యంపూడి సుబ్బారావు పూలమాలలు సమర్పించి రిజిస్ట్రారుకు శ్రీ కోటయ్యకు స్వాగత పత్రాలు సమర్పించారు. కార్యదర్శి శ్రీ అందె శాస్త్రులు నివేదికను చదివారు. జిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అక్కల కోటయ్య గత 12 సంవత్సరాలలో సొసైటిపొందిన అభివృద్ధిని ప్రభుత్వం చేసిన సహాయాన్ని వివరించి ఆంధ్రప్రదేశ్‌లోకెల్ల పెద్ద చేనేత కేంద్రమైన రాజోలు హాండ్లూమ్ కాలనీ స్కీముక్రింద మరి 200 యిండ్లు కాగా పేదలైన చేనేత పారిశ్రామికులకు మంజూరుచేయడం అవసరమని చెప్పారు.

శ్రీ వడ్డె నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డింగ్ బెంచిమేజస్ట్రేట్ శ్రీ ఆర్. డి. నాథం, శ్రీ అన్నదాత నాగేంద్రుడు, బూదేటి ఆదెయ్య శ్రీమర్ల చెంచయ్యలు ప్రసంగిస్తూ చేనేతవారు సంఘటిత శక్తితో వాయకులను అనుసరించి ఉద్యమాన్ని పొగించిన ఫలితంగానే ఇలాంటి వసతులు కలగడానికి అవకాశము కలిగిందని ప్రభుత్వము ఇంకా కొన్ని యిండ్లుకూడా యిచ్చట కట్టించాల కాలనీలో చేరినవారి వసతి నిమిత్తము కో-ఆపరేటివ్ స్టోర్సు యిచ్చట నిర్మించాలని చెప్పారు.

శ్రీ చంద్రశేఖరం నాయుడు యిలా చెప్పారు: "నేను చేనేత పారిశ్రామికులమధ్యనే పుట్టి పెరిగాను. మా పెద్దవాళ్లు కొందరు యీ వృత్తి చేస్తూ వుండేవారు. అందుచేత చేనేతవారి కష్టనుఖాలు నాకు బాగా తెలుసు. ఎప్పుడూ ఋణబాధతో చేనేతవారు సతమత మవుతుంటారు. సహకార సంఘాలు ఏర్పడినప్పటికి అందులోచేరి పనిచేయక బయట అప్పును తెచ్చుకొని వారిపద్దనే నేస్తూ వుండడం విచారకరము. కార్యకలాపాల్లో వ్యయాన్ని తగ్గించుకొని అప్పు బాధకు దూరంగా వుండాలి. సహకార సంఘాలలో పనిచేసే వారికి ప్రభుత్వం ఎన్నో వసతులు కల్పిస్తూ వున్నది వాటిని ఉపయోగించుకోవాలి."

అధ్యక్షులు శ్రీ కోటయ్య మాట్లాడుతూ యిలా చెప్పారు: "ముందుకు వచ్చిన వారిని వెనుకకు నెట్టడం ప్రభుత్వ విధానం కాదు. గుంటూరు జిల్లాలో యితర జిల్లాలకంటె వసతి వాడలు ఎక్కువ ఏర్పడినాయనే కారణాన ఎంతోకాలమునుండి వసతి వాడలు కావాలనికోరి అధికారులచే రికమెండ్ చేయబడిన చీమకుర్తి-చీరాల లాంటి పెద్ద చేనేత సహకార సంఘాల వసతివాడల స్కీములను ప్రభుత్వం వెనుకకు నెట్టుచున్నది. ఈ విధానాన్ని మార్చుకొని వారి స్కీములను శాంక్షన్ చెయ్యాలి. పేరాల చేనేత సహకార సంఘానికి ప్రస్తుతం నిర్మాణమైన 27 ఇండ్లు కాక మరొక 27 ఇండ్లు శాంక్షన్ చెయ్యాలి. వసతివాడల అభ్యంతరడానికి చేనేతవారికి ఆదనపు ఆదాయం చూపించడానికి చెట్లపెంపకం, కోళ్ళ పెంపకం, పాల సంఘాలు, పశువుల పెంపకం మొదలైనస్కీములు కూడా ఏర్పాటు చెయ్యాలి"

శ్రీ జి. కోటయ్య అతిథులందరికి వందన సమర్పణ చేశారు.

రిజిస్ట్రారుకు, అతిథులందరికి ఆరాత్రి సంఘంవారు విందు చేశారు.

విమానాల భద్రతకు కొత్త పరికరం

లండన్, మే 9

విమానాల జెట్ ఇంజన్ల పరీక్షకు ఉపయోగపడే కొత్త ఎలెక్ట్రానిక్ పరికరాన్ని యునైటెడ్ కింగ్డమ్‌లోని ఒక సంస్థ రూపొందించినది. జెట్ ఇంజన్ నిమిషానికి ఎన్ని చుట్లు తిరిగేదీ యీ పరికరంతో తెలుస్తారు. తదనుగుణంగా గవర్నర్లనూ ఇతర యంత్రాలనూ రూపొందించుకొనారు ఈ పరికరంతో పరీక్షించే జెట్ ఇంజన్ అవాంతరంగా ఆగిపోయే ప్రమాదం ఉండదు. ఈ ఇంజన్ శక్తి ఇంత అని నిర్ణయించి, తదనుగుణంగా విమానంలోని మిగతా మరలను అమర్చుతారు. జెట్ ఇంజన్ టర్బో మీటర్ అని దీని పేరు.

మల్లారెడ్డి వేదనగర్

సహకార గృహ నిర్మాణ సంఘం

(మా. వి.)

అళ్ళగడ్డ, మే 9

"మానవుడు సర్వయత్నానికి మాధవుడు తప్పక సహకరిస్తాడు" మల్లారెడ్డి వేదనగర్ సహకార గృహ నిర్మాణ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆర్. వెంకటాద్రి రావు తెల్పారు.

మల్లారెడ్డి వేదనగర్ మహా జనసభ అధ్యక్షులు శ్రీ జి. వెంగళరెడ్డి అధ్యక్షతన జరిగింది. తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, సంఘ డైరెక్టర్ శ్రీ ఆర్. వి. శేషాద్రి సభను ప్రారంభిస్తూ క్రింది విధంగా తెల్పారు.

"1955 అక్టోబరు 20 న పెద్ద చింతకుంట గ్రామ భూస్వామి శ్రీ జి. వెంగళరెడ్డి ఆదర్శ గ్రామ నిర్మాణానికై దాదాపు 38 ఎకరాల భూమిని దానంచేశారు. అప్పటి గవర్నరు శ్రీ పి. యం. త్రివేది శంకుస్థాపన చేశారు. దాదాపు కమ్యూనిటీ ప్రాజెక్టు రు. 25 వేలు ఆ స్థలం వ్యయం చేశారు. ప్రస్తుతము పంచాయతీ సమితి ఉద్యోగస్థుల భవనాలతప్ప మరొక్కటి గృహములేదు. కారణమేమంటే ప్రభుత్వము ఆర్థిక సహాయము చేయలేదు. ప్రస్తుతము సమితి అధ్యక్షులు శ్రీ పి. పుల్లారెడ్డి సంపూర్ణ సహకారముమల్ల రూరల్ గృహ నిర్మాణ సంఘము, సహకార గృహ నిర్మాణ సంఘముగా మార్చి ఆదర్శ గ్రామ నిర్మాణానికి కృషి సల్పుతున్నారు. మరో ముఖ్య విషయము శ్రీ డాక్టరు పుల్లారెడ్డి, సి. పి. తిమ్మారెడ్డి (ఎం. ఎల్. ఏ.) సహాయ; సహకారాలవల్ల ఈ గ్రామ నిర్మాణము త్వరలో ప్రారంభము కాగలదు. అయితే ప్రజలు వెంటనే సభ్యులుగాచేరి కనీసము తమ నివాసానికై స్వయం కృషి; పరస్పర సహకారాలతో గృహాలను నిర్మించుకోవాలి" అన్నారు. తర్వాత ఈ క్రింది నూతన కార్యవర్గ సభ్యులను తిరిగి 1963 వరకు ఎన్నుకున్నారు.

శ్రీ జి. వెంగళరెడ్డి (అధ్యక్షులు), శ్రీ కె. ఆర్. వెంకటాద్రిరావు (ప్రధాన కార్యదర్శి) డైరెక్టర్లు శ్రీయుతులు బి. లక్ష్మణ్ జి, కమలపురి కొండయ్య, ఆర్. వి. శేషాద్రి, బి. దీనమ్మ, కె. సుబ్బారావు స్థానిక పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరు, పెద్ద చింతకుంట పంచాయతీ అధ్యక్షులను కొఆప్ట చేశారు.

జిల్లా కాంగ్రెసు భవన నిర్మాణానికి వసూళ్ళు

కర్నూలుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనివాస్ వెంకటసుబ్బయ్య, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (పార్లమెంటు సభ్యుడు) కలసి జిల్లా కాంగ్రెసు కార్యాలయ నిర్మాణానికై అళ్లగడ్డ తాలూకాలో పర్యటించి దాదాపు రు. 4 వేల వసూలు చేశారు. దీనివల్ల తాలూకాలో ప్రజలు కాంగ్రెసుపార్టీపై చాల భక్తిశ్రద్ధలు చూపుతున్నట్లు తెలిసింది.

(స్వ. వి)

శ్రీ నాథ భారతము

శ్రీనాథుని కాలపు మత, సాంఘిక, రాజకీయ పరిస్థితులు (3)

కుమారి బి. విజయ భారతి

బంగారము వెండి తదితర లోహములతో ఆభరణములు తయారుచేయుచుండిరి. ముక్కున వత్తు, ఒడ్డాణము, దానికి గజ్జెల గొలుసు, అందెలు, త్రిసరములు, కంకణములు, కంఠికలు, తాటంకములు, జడకుచ్చులు, కాళ్ళపేళ్ళకు పిల్లాణులు, ముక్కెర, స్త్రీల సాధారణ ఆభరణములు. బొందిలీ స్త్రీలకు జడజాడా పద్ధతి అమలునందుండెను.

గృహములను నిర్మించునపుడు పశువులకు సచ్చట ఆచారము. పడపాల (వరండా) మొగసాల, చతుశ్శాల, ముందు అరుగులు, దొడ్డి వాకిలి, పెరడు ఇవి సర్వసాధారణముగా ప్రతి గృహమునకు నుండునవి. సన్నని గవాక్షములుండెడివి. వాస్తుశాస్త్ర మాచాటికి బయలుదేరినది. శాలమును గడియలతో లెక్కించుచుండిరి. రాజుల మోసాలలపై గంటలు కొట్టుచుండిరి. "శక్రు గడియారమునమించె శంఖరవము బిబుధలోకంబునందలి వేగుబోక"

సహగమనము సెమ్మదిగా వ్యాపించుచుండెను. జనులకు పరుపు నేలపై నమ్మకము మెండుగా నుండెను. సంతానార్థమై స్త్రీలు పడుపాట్లు శివరాత్రి మాహాత్మ్యమున నిట్లు వర్ణింపబడినది.

సీ॥ "భక్తితో మాతృకా భవనంబులకు జేగు,
కావించు నతిథి సత్కారములను
వాయుసంబులకు నిర్వర్తించు దధిబలి
కొలుచు జ్యేష్ఠాదేవి నలఘు మహిమ
చదివించుకొను పుణ్య సంహితా ప్రాకంబు
మూలి కామాణిక్యములు ధరించు
తన్వంగి గంధాక్షతలు చిరంటులకిడు
గీ॥ విప్రపత్నికల గౌరవించు దరము
కుమ్మరావంబు కడవలు కొల్లవిడుచు
బాలురప తియ్య పండులు పంచియిచ్చు
చెలులు తానును వ్రతములు సలుపుచుండు
తామరసనేత్ర పుత్ర సంతాన కాంక్ష"

పండ్రెండు సంవత్సరముల వయస్సునందే బాలికలకు పెండ్లిండ్లు చేసెడువారు. పెండ్లి సమయములందు జరిపెడి ఆచారములను శ్రీనాథుడిట్లు వర్ణించినాడు.

"వేడ్క నృత్యంబు లాడిరి వీధులందు
పాడి రెత్తిలి పికకుహూరావ మనుచు
పంజశంబున ధవళ ప్రబంధ గీత
ములను నవ్వేళ కర్ణాట కమలముఖులు"

ఆరణములు వాడుకయందుండెను. జనులు తమబిడ్డలకు భర్తలుండ్లకు బోవునపుడు ఆవులను ఆరణమిచ్చుచుండిరి. వూడ్చిపెట్టిన ధనమును భూమినుండి తీసికొనుటకుముందు దానిజాడరించి భూతములుండునని జనులు నమ్మిరి.

ఆకాలపు ధనికుల సుఖభోజనము నిపద్యము వ్యక్తము చేయగలదు.

సీ॥ "ఖండ శర్కర జున్నుకండచక్కెరలు,
దోపెలు, వడల్, నేవ పాపెములతోడ,
కమ్మగా కాచిన కరియాల నేతితో,
కమనీయ పంచభక్ష్యములతోడ,
సంబారములతోడి శాకపాకములతోడ,
పక్వమైన పెసరపప్పుతోడ,
తేనియధారతో, పానకంబులతోడ,
శిఖరి పాడ్బరసశ్రేణితోడ.
గీ॥ అధ్వ లవణాదికములతోడ అమృత ఖండ
పాండురంబైన దధితోడ బ్రాహ్మణులకు
భోజనము పెట్టు ద్వాదశి పుణ్యవేళ
లింగ మంత్రి నవీన రుద్రాక్షగదుండు" ఇకను,
"ద్రాక్షా పానక ఖండ శర్కరలతో రంభాఫల శ్రేణితో
గోక్షీరంబులతోడ, నుండెగలతో, క్రొన్నేతితో, పప్పుతో
నక్షయ్యంబగు సేరుబాల కలమహారంబు నిశ్శంకతన్
కుక్షుల్ నిండగ జారగించితిమి యక్షు ద్రక్షు ధాళాంతికన్"

పేట, గుఱ్ఱపుస్వారి, వేశ్యా విలాసము, విద్యా గోష్ఠి, వసంతోత్సవము, జాతి రాజుల వినోదములు. ఏనుగులపేటయు ఆనాటి వినోదము. ప్రౌఢదేవరాయలు ఏనుగులపేటయందు మిగుల నిపుణుడని, గజబెంటె దేవరాయలని బిరుదునందెను. రాజులు డేగలతో పక్షులను వేటాడుచుండిరి. జూదములు, అష్టావధానము, వాద్యము, నృత్యశాలలను, ప్రహేళిక, మాంత్రికత్వము, సంగీతము, మొదలగు వినోదములతో కాలము గడుపుచుండిరి.

వసంతోత్సవములు రాజులకు ప్రీతి పాత్రములగుటచే జనులయందును వ్యాపించినవి.

ఈ వసంతోత్సవములందు సహకార పూజయు నొకటి.

గీ॥ "బహుళ కస్తూరికా.....ఖండవితతి"

కనుమరజము, గంధపుపనుపు, పన్నీరు, రంగులు, ఒకరిపై నొకరు చల్లుకొనుచుండిరి. రాజులు మంత్రులు ఉత్సవములయందు యాకలు పల్లి బీదలకు దానము చేయుచుండిరి.

తిరునాళ్లూ ప్రసిద్ధమైనవి. జాతరలు, జాతరలందలి బోనగావళ్ళు, కుంభము, దున్నపోతుల బలులు, మొదలగునవి పల్నాటి వీర చరిత్రమున వర్ణింపబడినవి. జనులకు నాటకములయందెక్కువప్రీతి. జక్కులవారు శైవకథలను ప్రదర్శించుచుండిరి. గొండ్లివంటి దేశి నృత్య విధానములు జనులకు ప్రీతిపాత్రములైయుండెను. అందు కొన్ని స్త్రీలు ఆడునవి. కొన్ని పురుషు లభినయించునవి. బొమ్మలాట లీకాలమునందు వ్యాప్తిలో నుండెను. జిక్కిణి, చిందు, అను రెండు దేశీయ నృత్య విశేషములుండెను. తెలంగాణాలోని బతకమ్మపాట, రాయలసీమలోని బొడ్డెమ్మపాట యిట్టివి.

"కీర్తిగలదు రెవ్వాని కీర్తి గంధర్వులు
గాంధర్వమున యక్షగాన సరణి"

అని శ్రీనాథుడనుటచే ఆ కాలమునకే యక్షగానములు ప్రచారమునందున్నట్లు తెలియుచున్నది. జనులు వివిధములగు పాటలు పాడుచుండిరి. పల్నాటివీరుల చరిత్రను పిచ్చుక కుంట్లును, కాటమరాజు కథను గొల్లవారును, ఎల్లమ్మ కథను బవనివారును చెప్పుచుండిరి. ఎల్లమ్మకథ కాటమరాజు కథయే. దానినే మార్చి చెప్పుచుందురు. బ్రాహ్మణుల యిండ్లయందు కామేశ్వరి కథ ప్రసిద్ధమైనది. గుంటూరు, కృష్ణా, గోదావరి, జిల్లాలలో నిది విశేష ప్రచారమునందున్నట్లు కానవచ్చుచున్నది.

జనులలో శకునములపై విశ్వాసము మెండుగా నుండెను. గోధూళి లగ్నమున పురము ప్రవేశింపవలెనట! విశేషించి ఉషఃకాలము సర్వ ప్రయోజకారంధములకు ప్రశస్తము.

"గార్గ్య సిద్ధాంత మత ముషఃకాల కలన
శకున మూనుట యది బృహస్పతి మతంబు
విప్రజన వాక్య మరయంగ విష్ణు మతము
సర్వ సిద్ధాంత మభిజిత్తు సమ్మతమగు"-

నని భీమేశ్వర పురాణమున గలదు. ప్రయాణములకు, శిరఃస్నానములకు, నూతన గృహప్రవేశములకు, నిత్య జీవితములో అసంఖ్యాక అల్ప విషయములకు దినశుద్ధిని పాటించుట నేటికిని గలదు.

ఈనాటి మన పండుగలకును, ఆనాటివానికిని విశేష భేదము కానరాదు. శివరాత్రినాడు జాగరమాడుట ఆనాడును గలదని శ్రీనాథుడు వర్ణించినాడు. బహు భార్యత్వము, వేశ్యాప్రియత్వము దూష్యములు కావుండెను. ఆనాటి పల్లెలందు నేటి పలెనే విస్తృత భోజనము, కుండల వంటకము, చిన్న ఇల్లు, చద్దియన్నము భుజించుట నాడుకయుండుండినవి.

"చిన్న చిన్న రాళ్ళు చిల్లర దేవుళ్ళు
జాగులేటి నీళ్ళు జావరాళ్ళు
సజ్జ జొన్న కూళ్ళు సర్పంబులును దేళ్ళు
పల్లెజాటి సీమ పల్లెటూళ్ళు"-

అని గలదు.

"రసికుడు పోవడు పల్నా
డెసగంగా రంధ్రమైన నేకులె పడకున్
వసుధీశుడైన దుక్కును
గుసుమాస్త్రుండైన జొన్న కూడే కుడుచున్"-

అనుటచే నాడు ఏకుల పరిశ్రమ గృహ పరిశ్రమగా నుండినట్లు తెలియుచున్నది. రకరకముల చేతివృత్తులు వాడుకయందుండెను. స్త్రీలను, పురుషులను పాదరక్షలు ధరించెడివారు. వింతయైన కసీతో గూడిన పాదరక్షలు తయారు చేయబడుచుండెను. కజ్జలు, తేలిక కజ్జ, తోలు, దంతము, లోహములతో తయారు చేయుచుండిరి. "క్రొత్త మలకపార్ల కిజ్జు చెప్పులు" అని క్రీడాభిరామమున నున్నది. స్త్రీ పురుషులును పొడవైన జుట్టును పెంచిరి. రకరకములుగా కేశాలంకరణములు చేయుచుండిరి.

మతము

రాజులేమతము వనసరించిన ప్రజలలో నధికసంఖ్యాకులామతమునే అనుసరించిరి. రెడ్డిరాజులు మొదటినుండియు శైవులు. దివసమునకు అనేకసార్లు శివపూజ చేయుచుండిరి. శివ భక్తి పేరుతో జనులకేగ దేవతలను కొలిచిరి. "కోమలాంధ్రేందుధరు కొమ్మ గోసలాంబ, మహిత గోసలమ్మ తల్లి శ్రీమండతల్లి", నూకాంబ, ఘంటాంబిక, మాణిక్యాలదేవి అను శక్తులు దాక్షారామమున వెలసియుండినవి. మూలపురమ్మ అను దేవత కొండవీటి రెడ్డి కులదేవత. ఈమె దేవాలయము గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా అమీనాబాదు గ్రామమునందు కలదట!

యజ్ఞ యాగాది క్రతువులును జరుగుచుండెను. హరవిలాస శాకీఖండ, భీమఖండ, శివరాత్రి మాహాత్మ్యాది గ్రంథములు రచింపబడినవి. అనేక శైవమఠములు వెలసినవి. మఠాధికారులు స్వార్థపరులుగా, హైందవ పతోద్ధరణము, విద్యాపోషణము ప్రధాన లక్ష్యములుగా గ్రహించిరి. రాజులు ధనికులు. దేవాలయములు నిర్మించియు, కొన్ని దేవ బ్రాహ్మణ క్షేత్రములమీద పన్నులు తీయించియు, తమ భక్తిని చాటించిరి. తిరుణాలను, పణ్యారము అను నైవేద్య విధానములు దేవతారాధనమున వాడుకయందుండినవి. ఆంధ్రదేశము చారిత్రక ప్రసిద్ధిగన్న పెక్కు పుణ్యక్షేత్రముల కాలవాలము. సుప్రసిద్ధములైన పంచారామములలో కాలుగు గోదావరీ తీరమునను, ఒకటి కృష్ణాతీరమునను గలవు. అమరారామము, సోమారామము, క్షీరారామము, కుమారారామము, దక్షారామము అనునవి పంచారామములు. ఇందు దక్షారామము మిగుల ప్రసిద్ధిగన్నది. దక్షారామము వికసించిన కెందామరపువ్వు. పన్నెండు క్షేత్రములును తామర రేకులు. సప్త గోదావరీ జల ప్రవాహము తేనె. తన్మధ్యమున శుద్ధ స్ఫటిక సంకాశ మూర్తియగు భీమేశ్వరుడు రాజవాంసయై విహరించుచుండునని శ్రీనాథుడు వర్ణించినాడు.

"భీమనాథేశ్వరుని కన్న పెద్ద వేల్పు
దక్షవాటంబు కంటె నుత్తమ పదంబు
సప్త గోదావరము కంటె సకల తీర్థ
సారమగు తీర్థరాజము జగతిలేదు"

భీమనాథేశ్వరునికి శనివారోత్సవములు జరుగుచుండెనట!

శైవులు ప్రయోగ మార్గమును తాంత్రికపద్ధతిని ఎక్కువగా నవలంబించిరి. శైవ మతాచార్యులలో ఘోడేరాయ వంశమువారాజాడు ప్రసిద్ధులు. శక్తి పూజ ప్రబలియుండెను. వింధ్య పర్వతమందలి చండికాయతనమున ఆదిశైరవీ శక్తిని పెదకోమటి వేమభూపాలుడు పూజించునట్లు వేమభూపాల చరిత్రమునను న్నది.

రెడ్డి రాజ్యపు తుది కాలమున వైష్ణవ మతము దక్షిణ తమిళదేశము నుండి తెనుగుదేశమున కేగుమతి కాంక్షించినది. తుది రెడ్డిరాజులగు కొమరగిరి కాయారులు వైష్ణవము నవలంబించిరి. పరాశరభట్టు అను వైష్ణవ పండితుడు ఈ కాలమున ఆంధ్ర దేశమున పర్యటించెను.

వైశ్యులకు కులదైవము కన్యకాపరమేశ్వరి. గోళకీ మతమునకు శాఖలైన త్రిపురాంతక (కర్నూలు), పుష్పగిరి (కడప) మఠములు ఈనాడును కన్పించును. భైరవాది శివాలయములను కాళ్యాది శక్తిరూపిణులను పశుబలులచేత తృప్తి పరచుచుండిరి. నరబలులును అరుదుగా గాన్పించుచున్నవి. ఇవి జరుగు ఆలయములను చంపుడు గుడులని పిలుచుచుండిరి. శ్రీశైలమున భక్తులు తరించుటకు ఒక

పోలియో టీకాలమందు వాడకంలో ప్రయోగం

హైదరాబాద్, మే 9

పిల్లలకు పోలియో వ్యాధి రాకుండా అరికట్టుటకుఉపయోగపడు మందును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 1,00,000 మోతాదులను సంపాదించినది. దీనిని యిచ్చిన పిల్లలకే రెండవ మోతాదుగా యిచ్చుటకై మరొక 1,00,000 మోతాదులు ఆరు వారాల వ్యవధిలో సంపాదింపబడగలవు. ఇది కేవలము ఫీల్డు ప్రయోగం. ఈ ప్రయోగము రాష్ట్రం వివిధ ప్రాంతాలలో, యీ వ్యాధివున్నచోట్ల, లేనిచోట్ల కూడ జరుపబడుతుంది. ఇది శీఘ్రబాహుళ్యంలో యీవ్యాధిని అరికట్టుటకు చేసే ప్రయత్నం కాదన్న విషయము స్పష్టమే. అవసరమైతే అట్టి పర్యాయ యీ ఫీల్డు ప్రయోగం ఫలితాలు తెలిసినమీదట గైకొనబడుతుంది. ఇప్పుడీ ఫీల్డు ప్రయోగము తప్పనిసరి. ఎందుకనగా ఇది నోటితో మింగవలసిన టీకాల మందు, ఇట్టిది మన దేశములో ఇంతవరకు యెన్నడూ వినియోగింపబడలేదు. ప్రస్తుతం యీ మందు యొక్క మోతాదులు పరిమితంగా మాత్రమే అందుబాటులో నున్నవి. ఈ కృషి భారతదేశ వైద్య పరిశోధన సంఘములో కలిసి జరుపబడుతున్నది.

పై సరుకును 1961 మే 8_15 తేదీల మధ్య దిన జిల్లాలలో సరఫరా చేయవలెనని సంకల్పం.

విజయవాడ మునిసిపాలిటీ, మచిలీపట్నం మునిసిపాలిటీ, కృష్ణాజిల్లా గ్రామాలు, గుంటూరు జిల్లా గుంటూరుపట్టణము, ఖమ్మం, నెల్లూరు, ఏలూరు, నల్గొండజిల్లా, హైదరాబాదునగరం, బిళాఖట్టణంపూరు, జిల్లా.

ఈ ప్రయోగ ఫలితాల ననుసరించి అవసరమైతే యీ అంటు వ్యాధి ఎప్పుడు దాదాపు అంతరించినది- యీ మందు మరల సరల తెప్పింపబడగలదు. ఈ మందు నిచ్చుటకు మందు వెనుకల దాదాపు 610 మంది పిల్లల రక్తమును, మలమును పరీక్షార్థము తీసుకొనుటకు విజయవాడ, గుంటూరు, హైదరాబాదు ఆస్పత్రులలో ఏర్పాట్లు చేయబడినవి. ఈ మందు సరఫరా చేయబడే తేదీ, సమయము, స్థలాలవివరాలు స్థానికంగా తెలియచేయబడతవి

ఈ మందు నిచ్చించుటకు తీసుకువచ్చే పిల్లలకు వయస్సు 5 సంవత్సరాల వరకు వుండవచ్చు. ఆ వయస్సు అంతకులోపు వయస్సు పిల్లలనే నిర్ణీత సమయములో తీసుకొనివచ్చి యీ కృషిలో ప్రభుత్వంతో సహకరించమని ప్రజలకు మనవి. సరుకు పరిమితముగా ఉన్నందున మందు ఖచ్చితముగా కేంద్రాలకు పిల్లల రాకముందు ప్రాధాన్యతనుబట్టి సరఫరా చేయబడుతుంది. ఒక కేంద్రానికి వుద్దేశించిన మందు అయిపోగానే సరఫరా కేంద్రం మూసివేయబడుతుంది. ఆలస్యంగా వచ్చిన పిల్లలకుదొరకదు.

లోకసభలో ప్రస్తావన

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగూడెములో బాల పక్షవాతం ప్రబలినట్లు భారతప్రభుత్వానికి వార్త లేమీ అందలేదనీ, ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ మే 3వ తేదీన లోకసభలో సర్వశ్రీ టి. బి. విఠలరావు, పి. సి. బాయవాలు అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియజేశారు.

రష్యానుంచి వాక్సీను అందిందనీ, ఆంధ్రప్రదేశ్‌లో బాల పక్షవాతము వ్యాపించిన ప్రాంతాలలోని పిల్లలకు నోటిద్వారా పుచ్చుకునే యీ సజీవమైన వాక్సీనును ఇవ్వాలని సంకల్పించారనీ మంత్రి చెప్పారు. వ్యాధికి లోనుకాగల 2, 5 ఏళ్ళ వయస్సుగల పిల్లలకు యీ వాక్సీను ఇస్తారనీ, పిల్లలకు మందు ఎలా ఎన్ని దశలలో ఇచ్చి, వారిని ఆతర్వాత ఏవిధముగా కనిపెడుతూవుండాలి అనే విషయానికి సంబంధించిన కార్యక్రమాన్ని సవివరముగా రూపొందించడం జరిగిందనీ మంత్రి వివరించారు. వాక్సీను యిచ్చే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించడంజరుగుతుందని చెప్పారు.

పసర గ్రామంవద్ద పిడుగుపాట్లు

పసర, మే 9

స్థానికముగా ఏప్రిల్ 29వ తేదీ రాత్రి 11 గంటలనుండి ఈదురుగాలితో ప్రారంభమై కనివిని యెరుగనంతటి వర్షము కురిసినది. పసర గ్రామనివాసి శ్రీ మరీదు కోటేశ్వరరావు యింటిమీద పిడుగుపడి ఇల్లు కాలినది. మొత్తం ఎనిమిది మంది ఆ యింటిలోనున్నారు. చుట్టుపట్ల గ్రామాలకు సమీపములలోనివారు ఐదారు పిడుగులు పడినట్లు చెప్పుచున్నారు. శ్రీ కోటేశ్వరరావు యింటిలో ఎవ్వరికీ ప్రమాదము జరుగలేదు.

జపాన్ ఫొటోగ్రాఫర్‌కి పులిట్జర్ బహుమానం

న్యూయార్క్, మే 9

జపాన్ పత్రికా ఫొటోగ్రాఫర్ ఒకరికి యీ సంవత్సరం అమెరికన్ పులిట్జర్ బహుమానం యిచ్చారు. ఒక విదేశీ ఫొటోగ్రాఫర్‌కు పులిట్జర్ బహుమానం ఇవ్వటం ఇదే మొదటి పర్యాయము.

గడచిన ఏడాదిలో అమెరికాలో జర్నలిజం, సాహిత్యం, నాటకం, సంగీత రంగాలలో విశిష్ట కృషి జరిపిన వారికి పులిట్జర్ బహుమానాలు ఇస్తుంటారు.

టోక్యోనుంచి వెలువడే మైనిచి అనే పత్రికకు చెందిన యసూషి నగాయో అనే యీ 30 ఏళ్ళ యువ ఫొటోగ్రాఫర్ అక్టోబర్ 12న జపాన్ సోషలిస్టు నాయకుని హత్య జరిగినప్పుడు తీసిన ఫొటోకిగాను యీ బహుమానం లభించింది. ఈ ఫొటో ఒక అమెరికన్ పత్రికలో ప్రచురించబడింది. జపాను సోషలిస్టు నాయకుడు ఇనేజూరి అసనూమాను ఒక విద్యార్థి హత్య చేశాడు.

పులిట్జర్ బహుమానాలు 1917లో ప్రారంభమైనవి. ప్రసిద్ధ అమెరికన్ పత్రికా ప్రచురణ కర్త జోసఫ్ పులిట్జర్ వీటిని ఏర్పాటు చేశారు. కొలంబియా యూనివర్సిటీ జర్నలిజం విద్యాలయం వీటిని నిర్వహిస్తున్నది.

బహుమానాలు పొందినవారిలో ఇంకా వీరున్నారు:

కాల్పనిక సాహిత్యం; హార్పర్ లీ వ్రాసిన "టు కిల్ ఏ మాకింగ్‌బర్డు" నవల.

నాటకం. టాడ్ మోకజల్ వ్రాసిన "అల్ ది వే హోం" నాటకం.

చరిత్ర; హెర్బర్టు ఫైన్ వ్రాసిన "బిట్వీన్ వార్ అండ్ పీస్; ది పోట్సుడమ్ కాన్ఫరెన్స్ అనే గ్రంథం.

జీవిత చరిత్ర; డేవిడ్ డొనాల్డు రచించిన "చార్లస్ సమర్ అండ్ ది కమింగ్ ఆఫ్ ది సివిల్ వార్".

వచన కవిత్వం: ఫిలిమ్ మెక్‌గిన్లి రచన "టైమ్స్ త్రి" "సెలెక్టెడ్ వర్క్స్ త్రి డికేట్స్".

సంగీతం: వాల్టర్ విట్సన్ వ్రాసిన "సింఫనీ నం. 7".

అంతర్జాతీయ వార్తల సేకరణ; లిన్ హైనర్‌లింగ్ (అసోసియేటెడ్ ప్రెస్) "అండర్ ఎక్స్‌ట్రా అర్డినరీ డిఫికల్టు కండిషన్స్" అంటూ కాంగో పరిస్థితి తొలి దశ గురించి, ఆఫ్రికాలో ఇతరచోట్ల సంఘటనల గురించి ఆయన వార్తలు వ్రాసినతీరుకు మెచ్చుకోలుగా ఈయేటి పులిట్జర్ బహుమానం ఇచ్చారు.

ప్రజాసేవ: ది అల్మేలో(టెక్సస్) గ్లోబ్- డెమోక్రాటిక్ న్యూస్ పేపర్ అనే పత్రిక ఒక స్థానిక "చట్టాన్ని అమలుపరచడంలో జరిగిన వైఫల్యాన్ని" బయటపెట్టినందుకు పులిట్జర్ బహుమానం ఇచ్చారు.

ఇదివరకు ఇద్దరు విదేశీయులు పులిట్జర్ బహుమానాలు పొందారు. 1917 లో అప్పటి అమెరికాలో ఫ్రెంచి రాయబారి జె. జె. జూస్‌రాండ్‌కి చరిత్ర బహుమానము, 1934 లో బ్రిటిష్ పౌరుడూ, న్యూయార్క్ టైమ్సు ప్రతినిధిగా ఉన్న ఫ్రెడరిక్ టి. బిర్చాల్‌కు విదేశీ వార్తా సేకరణ బహుమానము ఇచ్చారు.

కడపలో రేడియో రిలే కేంద్రం

శ్రీ శేషాద్రి ప్రకటన

కర్నూలు, మే 9

కర్నూలు జిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. వి. శేషాద్రి రేడియో రిలే కేంద్రం కడపలో ఏర్పాటుకు ప్రభుత్వము నిర్ణయించినట్లు వెల్వడిన వార్తపై దిగువ ప్రకటన చేశారు:

"రాయలసీమలో నెలకొల్పనున్న రేడియో రిలే కేంద్రాన్ని కర్నూలులో స్థాపించాలని ఇదివరలో నిర్ణయము చేసినట్లు పత్రికలో చూశాము. ఇప్పుడిది తిరిగి కడపలో నిర్ణయించినట్లు తెలిసింది. కర్నూలు మాజీ ఆంధ్ర రాజధానిగావుండి, ప్రస్తుతము రాయలసీమలో కర్నూలు పట్టణము అన్ని విధాల అభివృద్ధి చెందిన పట్టణంలో కేంద్రాని స్థాపించకుండా కేవలము రాయలసీమకు కేంద్రంగా కడప వున్నదని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ప్రారంభంలోనే కడప పేరును ప్రభుత్వము సూచించి ఉంటే బాగుండేది. ఇప్పుడు ప్రజలు ఈ మార్పువల్ల ఒకవేళ సాంకేతికంగా యీ మార్పు జరిగినప్పటికి రాజకీయంగా మార్పు జరిగిందని; భావించవచ్చు.

పసిడి పలుకుల కావ్యధార

(రవీంద్రుని 'ఫ్రూట్ గాదరింగ్', 'స్ట్రైబర్డ్సు'నుండి)

"ఎవరైతే క్రిందపడిన జీవితాన్ని కాళ్ళక్రింద త్రొక్కేస్తూ గర్వంతో నిండిన దారిపై నడుస్తారో, మృదువైన ఆకుపచ్చని భూమి రక్తంలో తమ కాళ్ళ ముద్రలతో కప్పేస్తారో;

వారిని సంతోషించనివ్వు, నిన్ను అభినందించనివ్వు, ప్రభో! ఈ రోజు వారిదే మరి!

నా సర్వస్వం ఆ బాధా తప్త దీనులతో, అధికార భారాన్ని మోసే జీవులతోనే పుడిపోతుంది; చీకటిలో నిట్టూరుస్తూ, వారి ముఖాలు దాచుకొంటున్న వారితో వున్నదున నేను కలతజ్ఞుడను.

నీ రహస్య రాత్రి అగాధంలో వారి ప్రతి వేదన శ్వాస కొట్టుకొంటుంది; వారి ప్రతి అవమానం నీ మహోన్నత నిశ్శబ్దంలో కూడుకొంటోంది.

రేపు మాత్రం వారిదే మరి!

ఓ రవీ, ఉదయ పుష్పాల్లో వికసిస్తున్న గాయాలైన హృదయాలపై ఉదయించు. గర్వాంధతను నీ జ్వాలతో బుడిద అయ్యేలా మండించు".

× × ÷ +

"నాలోని జీవితాన్ని ఒకరోజు, నా జీవితంలో దాక్కొన్న ఆనందాన్ని ఈ రోజులు తమ ఆదర్శాల దుమ్ముతో నా మార్గాన్ని తప్పించినా; కలుసుకుంటాను.

దృశ్యాలలో నేను దాన్ని తెలుసుకున్నాను, కొంతకాలం ఆ అగాధాల శ్వాస నాపైకి ఎగిరి నా ఆలోచనలను మత్తెక్కించాయి.

పలుగు తెరల వెనుక నివసించే నేను లేని ఆనందాన్ని ఒకదినం కలుసుకుంటాను. నొరునుకొని పారే ఏకాంతంలో ఒకరోజు నిలుచుంటాను, ఎక్కడైతే సమస్త వస్తువులను సృష్టికర్త చూస్తూ వుంటాడో".

+ + × ×

"అవమానంలో గొప్పవాళ్లుగా వుంటేనే మనం ఔన్నత్యానికి దగ్గరగా వుంటాం"

"మనిషి చరిత్ర ఓపికతో అవమానితుల విజయానికై వేచియుంది"

"నా చివరిరోజు నేనేవరి అతిథిని కాను"

(—అనువాదం: శ్రీ కె. యాదవరెడ్డి)

పోలీసు సిబ్బందికి గృహవసతి

పథకాలకు రు 12 కోట్ల సహాయం

న్యూఢిల్లీ, మే 9

పోలీసు సిబ్బంది గృహ నిర్మాణ పథకాల కొరకు కేంద్రప్రభుత్వంవివిధ రాష్ట్రాలకు దాదాపు రు. 12 కోట్లు అప్పు ఇచ్చింది.

ఈ ఋణ సహాయం తమ తమ ప్రయత్నాలకు అదనముగా కొంత మేరకు సహాయం చేయడానికిగాని, పూర్తి బాధ్యత సహకరించడానికి కాదన్న విషయం రాష్ట్రాలకు జ్ఞాపకము చేశారు. పోలీసు సిబ్బంది కొరకు గృహాలు నిర్మించేందుకుగాను తమ బడ్జెట్‌లో ప్రతి సంవత్సరము తగినంత మొత్తం కేటాయించవలసిందనీ, సాధ్యమైన మేరకు పోలీసులు అందరికీ కూడా గృహ వసతి సౌకర్యాలు కల్పించవలసిందనీ వారిని కోరడమైంది.

పోలీసు సిబ్బంది గృహ నిర్మాణ పథకం కొరకై కేటాయింపు గత 5 సంవత్సరాలలో చెప్పుకోతగినంతగా పెరిగింది. ఈ మొత్తం 1966-57 లో రు. 80 లక్షలు కాగా, అది 1960-61 సంవత్సరంలో సుమారు రు. 3కోట్లకు చేరబడింది.

హిందీలో సంతకం

న్యూఢిల్లీ, మే 9

ఈమధ్య రాజ్యసభలో శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అధికార పత్రాలపై ప్రభుత్వోద్యోగులు హిందీలో సంతకం చెయ్యడానికి శేమైనా అభ్యంతరము ఉందా అని అడుగగా, దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ లేదని సమాధానం చెప్పారు.

ప్రభుత్వోద్యోగులు తమ జీతపు బిల్లులు, ప్రయాణపు భత్యం బిల్లులు వగైరాపైనే కాకుండా హిందీలో వ్రాయబడిన అధికార పత్రాలు, వివరణలు, లేఖలు మొదలైనవాటిపై కూడా హిందీలో సంతకం చేయవచ్చునని కూడా కేంద్ర మంత్రి చెప్పారు.

భారత నౌకా దళానికి కొత్త యుద్ధ నౌక "బెట్వా"

బొంబాయి, మే 9

భారత నౌకా దళంకోసం ఇంగ్లండులో నిర్మించిన ఒక కొత్త విమాన విధ్వంసక యుద్ధ నౌక ఐఎన్ ఎస్-బెట్వా మే 5 వ తేదీన యునైటెడ్ కింగ్‌డంనుంచి బొంబాయి రేవుకు వచ్చింది.

యమునయొక్క ఉపనది బెట్వా పేరు యీ నౌకకు పెట్టారు. ఈ నౌక బరువు 2,500 టన్నులు. కమేండరు ఆర్. కె. ఎస్. గాంధీ యీ నౌకకు అధిపతి. భారత నౌకా దళంలోగల ఇట్టి నౌకలలో ఇది మూడవది.

ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవము

పామ్రు, మే 9

మే నెల 1 వ తేదీ సాయంత్రము స్థానిక ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్‌లో పామ్రు సబ్ రిజిస్ట్రారు శ్రీ డి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన క్లబ్ తృతీయ వార్షికోత్సవము జరిగింది.

కార్యదర్శి శ్రీ జె. బంగారరావు నివేదిక చదివారు. త్వరలో క్లబ్‌ను రిజిష్టరు చేయించుటకు తీర్మానించారు.

శ్రీయుతులు తమ్మాకోటిరెడ్డి, యం. వి. కృష్ణారావు, కోగంటి దుర్గామల్లికార్జునరావు, చాపలి వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

శ్రీ టి. కోటిరెడ్డిని అధ్యక్షునిగా శ్రీ డి. మోహనదాసును ఉపాధ్యక్షునిగా శ్రీ జె. బంగారరావుగారిని కార్యదర్శిగా, శ్రీ జి. సుబ్రహ్మణ్యమును సహాయ కార్యదర్శిగా, శ్రీ టి. వి. సి. హెచ్. శర్మ కోశాధికారిగా కె. మధుసూదనరావు, బి. అర్జునరెడ్డి, బి. బుచ్చిరెడ్డి, మహమ్మద్ యూసఫ్‌ను సభ్యులనుగా ఎన్నుకొన్నారు.

పరిగిలో గ్రంథాలయ స్థాపన

పరిగి, మే 9

పరిగిలో యువజన సంఘ కృషి ఫలితముగా "రవీంద్ర ఆంధ్ర భాషా నిలయము" పేర నొక గ్రంథాలయము స్థాపించబడినది. రవీంద్ర కవీంద్రుని స్మారక చిహ్నముగా ఈ గ్రంథాలయం వెలిసినది.

పరిగి తాలూకా పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ అహమద్ షరీఫ్ అధ్యక్షతన 2 మే సాయంత్రము గ్రంథాలయ ప్రారంభోత్సవ సమావేశము జరుపబడినది. వారు తమ ప్రారంభోపన్యాసములో యువకుల సమైక్యత, కృషిని శ్లాఘించారు. సరస్వతీ దేవి పూజ పిమ్మట విశ్వకవి రవీంద్రుని చిత్రపటము ఆవిష్కరింపబడినది.

గ్రంథాలయ నిర్వహణకై ఈదిగువ వారు యువజన సంఘమునుండి ఎన్నుకొనబడినారు.

అధ్యక్షులు శ్రీ జె. ఎం. వీరయ్య, ఉపాధ్యక్షులు శ్రీ టి. కృష్ణయ్య, కార్యదర్శి ఎస్. ఎం. ఆనంతాచారి, సహాయ కార్యదర్శి శ్రీ యు. విఠలయ్య కోశాధిపతి యం. సురేశ్ బాబు, సూపర్ వైజర్ శ్రీ మహాలింగము. సభ్యులు: ఎం. రఘునందన్, యస్. రామాచారి, ఎ. నర్సిములు, అవధూత, ప్రభు, యమ్. మాలానా, జి. రాములు, యస్. సర్వోత్తమాచారి మున్నగు ముప్పది మంది.

చిత్రసీమ

రష్యాలో: సినీనటుల జీవన పరిస్థితులు

సోవియట్ దేశ సాంస్కృతిక రంగములో మహోజ్వలాభ్యున్నతిని పొందుతున్న శాఖలలో చలనచిత్రకళ ఒకటి. ఇప్పుడు సోవియట్ దేశం మొత్తంమీద 36 ఫిల్మ్ స్టూడియోలు ఉన్నాయి. ఈ స్టూడియోలలో చలన చిత్రాలు నిర్మింపబడుటమేగాక, సినిమానటులకు శిక్షణగూడా యివ్వబడుతుంది. చలనచిత్ర నటులకు ఇలా స్టూడియోలలోనేగాక వేరే విద్యా సంస్థలలోగూడా శిక్షణ యివ్వబడుతుంది. అలాంటి వాటిలో మాస్కోలోని అఖిల యూనియన్ ప్రభుత్వ చలన చిత్రకళా విద్యా సంస్థ ఒకటి. లునాచర్స్కీ ప్రభుత్వ నాట్యకళా సంస్థ అన్నది మరొకటి ఉన్నది. అది కూడా చలన చిత్రనటులకూ, రంగస్థల నటులకూ శిక్షణ నిస్తుంది. సోవియట్ దేశంలో చలన చిత్రకళకూ, నాటక రంగానికీ అవినాభావ సంబంధమున్నది. సోవియట్ దేశ చలనచిత్ర నటులలో చాలామంది నాటకరంగంపై అనుభవాన్ని గడించినవారే. ఇప్పటికీ వారు అటు నాటకాలలోనూ, ఇటు చలన చిత్రాలలోనూ నటిస్తున్నారు. ఉదాహరణకు ఐగోర్ ఇల్యిన్స్కీ అనే సోవియట్ దేశ ప్రజా కళాకారుడు మాస్కో మాలీ నాటక సమాజానికి చెందినవాడు. అతడు ఆ నాటక సమాజంవేసే నాటకాలలోనే గాక అనేక చలన చిత్రాల్లోగూడా హాస్య పాత్రలను ధరిస్తుంటాడు. నికొలాయ్ చెర్కీసోవ్ అనే మరొక సోవియట్ దేశ ప్రజాకళాకారుడు లెనిన్‌గ్రాడ్‌లోని పుష్కిన్ నాటకకళా సమాజంలో పనిచేస్తూనే అనేక చలన చిత్రాల్లో గూడా నటిస్తున్నాడు. సోవియట్ దేశ ప్రజాకళాకారిణి వేరామాలెత్స్కయా చలన చిత్రాలలో నటించటం ప్రారంభించటానికి పూర్వం వక్తంగోవ్ నాట్యకళా సంస్థలలో శిక్షణను పొందింది. ఇప్పుడామె మాస్కోలోని మస్సోవెత్ నాటక సమాజం నాటకాలలోకూడా వేషాలు వేస్తుంది.

కాని చలన చిత్ర నటులందరూ నాటక రంగంనుండే వచ్చినవారే ననుకోగూడదు. చాలామంది నటులు వివిధ జాతీయ రిపబ్లిక్‌లలోని ఫిల్మ్ స్టూడియోలలో శిక్షణను పొందారు.

దిల్బార్ శక్యమోవా అనే గాయకి స్టాలినాబాద్‌లోని సంగీత పాఠశాలలో శిక్షణను పూర్తి చేసుకొన్నాక ఒక చోట సంగీత కచేరీని జరుపుతూవుండగా తజిక్ చలన చిత్ర నిర్మాతలు ఆమెను చూడటం తటస్థించింది. అప్పుడు వారామెను "ఉన్నతోద్యోగం" అనే ఒక చలన చిత్రంలో నటించమని కోరారు. అది మొదలు కాని ఆమె అనేక చలన చిత్రాల్లో నటించింది. ఇదేవిధంగా సోవియటు దేశంలోనూ, విదేశాలలోనూకూడా ప్రఖ్యాతిపొందిన లైలా అబషిద్జీ అనే నటి మెండట్లో జార్జియన్ రిపబ్లిక్‌లోని "గ్రుజియా ఫిల్మ్" స్టూడియోలో శిక్షణను పొందింది.

ఐసెన్‌స్టీన్, దోవ్‌జెంకో, పుడోవ్‌కిన్ మొదలైన ప్రఖ్యాత సోవియటు చలనచిత్ర దర్శకులు అనేకమంది నటులకు శిక్షణ నిచ్చారు. చిరకాలాను భవంగల రోమ్, జి. రాసిమోవ్ వ్యత్యేవ్ మొదలైన చలనచిత్ర దర్శకులు యిప్పటికీకూడా యీ సంప్రదాయాన్నే అనుసరిస్తూ అనేకమందికి శిక్షణ నిస్తున్నారు.

సోవియటు దేశంలో నిరుద్యోగ మనేది లేనేలేదు. అలా ఉండటానికి అవకాశమే లేదు. చలనచిత్ర నటులకు వారివారి సామర్థ్యతనుబట్టి చలనచిత్రాలలో పాత్రలియివ్వబడుతాయి. చలనచిత్ర దర్శకులు స్టూడియోలలో పోటీలను పెట్టి నటుల నటనను చూచిన తర్వాతనే వారికి తగిన పాత్రలను కేటాయిస్తారు. కొన్ని కొన్ని సమయాల్లో నిర్మించదలుచుకొన్న చిత్రంలోని నాయికా నాయకుల పోలికలు సరిపోయే వ్యక్తులను యెన్నుకొనటం జరుగుతుంది. రష్యన్ సమాఖ్యకు చెందిన బబోచ్కిన్ అనే నటుని విషయంలో యిలానే జరిగింది. సరోవ్ నాట్యకళా సంస్థలో శిక్షణను పొందిన తర్వాత బబోచ్కిన్‌ను చలనచిత్ర దర్శకుడు వాసిల్యేవ్ చపయేవ్ పాత్రకు ఎన్నుకొన్నాడు. ఈ పాత్రను బబోచ్కిన్ అత్యద్భుతంగా నటించి ప్రజల మన్ననలను పొందారు.

కొందరు నటులు స్టూడియోలలో పనిచేస్తూనే నాట్యకళలో మరింత విజ్ఞానాన్ని పొందేందుకు నాట్యకళా శిక్షణా సంస్థలమండి పోస్టుద్వారా విద్యాభ్యాసాన్ని పొందుతారు. నటులు చలనచిత్ర దర్శకులవద్ద పొందే శిక్షణ పీటన్నిటికంటే ముఖ్యమైనది. ఫిల్మ్ క్లబ్బులు మొదలైనచోట్ల జరిగే చర్చలకు నటీనటులు హాజరవుతుంటారు. చలనచిత్రాలు నాటిలో నటించిన నటీనటుల బాగోగులు ఇక్కడ చర్చింపబడుతాయి.

సోవియటు దేశంలోని చలనచిత్ర నటులు రోజుకు ఏడు గంటలపాటు పనిచేస్తారు.

కాని సృజనాత్మక కృషికి కాల నియమాలను పెట్టటం సాధ్యంకాదన్న మాట నిజమే. ఆ విషయాన్ని నటీనటులు గుర్తిస్తారు. ఆ విధంగా నటులు ఏడు గంటలకంటె యెక్కువ పని చేయవలసి వచ్చినప్పుడు వారికందుకు అదనంగా డబ్బు, సెలవు యివ్వబడుతాయి. దట్టంప్రకారం చలనచిత్ర నటులు పని వారం 41 గంటలకు మించకూడదు (శనివారాల్లో పని ఆరు గంటలు మాత్రమే)

స్టూడియోలలో జీతాలపైనఊంటూ చిత్రాలలోనటించేవారూ ఒక్కొక్క చిత్రానికి కంట్రాక్టుపైన నటించేవారు ఉంటారు. సాధారణంగా నాటక సమాజాల నటులు కంట్రాక్టులపైన చలనచిత్రాల్లో నటిస్తుంటారు. చలన చిత్రనటుల జీతాలకు నిర్ణీతమైన "స్కేలు" ఉంటుంది. ప్రత్యేకంగా యేదైనా పనిమీద నటులు పురమాయింపబడినప్పుడు వారికి వారివారి సామర్థ్యాలనుబట్టి జీతాలు నిర్ణయింపబడుతాయి. జీతాల్లో నాలుగు తరగతులు ఉంటాయి. అవి ఉన్నత తరగతి, ప్రథమ తరగతి, ద్వితీయ తరగతి తృతీయతరగతి. ఈ నాలుగు తరగతులలో మళ్ళీ వేరే విభాగాలుఉంటాయి. మొత్తంమీద ఎనిమిది రకాలుగా జీతాలు ఉంటాయి. చిత్రం బాగా ప్రజాదరణను పొందినట్లయితే నటీనటులకు వారి జీతాలపైన 20-30 శాతం బోనసు యివ్వబడుతుంది. కంట్రాక్టుపైన చిత్రాల్లో నటించే నటులు యీ తరగతుల్లో యేదో ఒక తరగతి జీతంపైన నియమింపబడుతారు. బయటి ప్రాంతాలకు "షూటింగుకు" వెళ్ళినప్పుడు నటులకు అయ్యే ఖర్చులను స్టూడియో వారే భరిస్తారు. ప్రభుత్వ కార్మిక చట్టానుసారం నటులకు సాంవత్సరిక సెలవు యివ్వబడుతుంది. దేశంలోని యితర కార్మికులందరికీ లభించే విధంగానే వారికీ ఉచిత వైద్యసౌకర్యం వృద్ధాప్యంలో పెన్షన్ మొదలైనవి ఉంటాయి. చలనచిత్ర నటీనటులకు వారి ఆరోగ్య, విశ్రాంతి కేంద్రాలు ఉంటాయి. స్టూడియోలేవారికి గృహవసతిని కల్పిస్తాయి.

అనూరాధ

శ్రీ ఎల్. బి. లక్ష్మణ్ నిర్మించిన "అనూరాధ" గత మాసం 14 నుండి జుబిలీ మహల్ టాకీస్‌లో విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది. ఈ సంవత్సరం రాష్ట్రపతి సువర్ణ పతకమునందిన యీ చిత్ర రాజమునకు దర్శకత్వం వహించిన హృషికేశ ముఖర్జీ అభినందనీయులు.

అనూరాధగా లీలా నాయుడు, ఆమె భర్త డాక్టర్‌గా బాల్‌రాజ్ సహని అత్యుత్తమంగా నటించారు.

అనూరాధ లక్ష్యోధికారి ఏకైక కూతురు. పేదవాడూ, ప్రజాసేవయే పరమార్థంగా నెంచి గ్రామీణుల సేవకే జీవితాన్నంకితంచేయ సంకల్పించుకున్న డాక్టరును ప్రేమించి తండ్రి అభీష్టమునకు వ్యతిరేకంగా వివాహమాడి పల్లెటూరిలో పతితో సంసారం సాగిస్తుంది. పతినుండి ప్రతి భార్యా అభిలషించే ప్రేమ అనూరాధ తన భర్త డాక్టర్ కాబట్టి పొందలేకపోతుంది. ఎన్నో పర్యాయాలు ముస్తాబై పతికై నిరీక్షిస్తూ రాత్రంతా ఒంటరి జీవితం గడిపినా తన మనో బాధను భర్తకు తెలీనీదు. అనూరాధ త్యాగశీలత, సహనం, ఆమె భర్త ఒక గొప్ప డాక్టరగుటకు కారణాలనుట నిస్సందేహం. వైద్య విద్య నభ్యసించుటకు ఆరంభిస్తారో లేదో నేటి మన వైద్య విద్యార్థులు లక్షలు గడించాలని పట్టణాలలో సుఖంగా జీవితం గడపాలనుకలలు కంటూంటారు. అనురాధ పతి అట్టి కోవకు చెందినవాడు కాదు. పల్లెటూళ్ళలో బీదలకు సేవచేయాలనేదే ఆయన లక్ష్యం. బీదవారికి స్వయంగా డబ్బు ఖర్చుపెట్టయినాసరే చికిత్స చేస్తాడు. రోగం నయం కావాలనేదే ప్రధానం కాని రోగిని మృత్యుముఖంలోనుంచిడబ్బుకైదేరాలాడడు. అట్టి త్యాగనిరతికల డాక్టర్ నేడు మన దేశమునకు ముఖ్యావసరం. ఈ చిత్రమునుండి నవనాగరికులమనుకునే నేటి యువతీ యువకులు నేర్చుకోదగిన గుణపాఠం ఏంతైనా వుందనుటలో సందేహంలేదు.

లండన్‌లో భారతీయ ఫిలిమ్‌ల ప్రదర్శన ఏర్పాటు

భారతీయ జీవిత విధానాన్ని వివరించే ఫిలిమ్‌లను లండన్‌లోని కామన్వెల్తు ఇన్‌స్టిట్యూట్‌లో త్వరలో ప్రదర్శించే ఏర్పాటు జరిగినది. ఖాజా రదో, కేరళ అనే ఫిలిమ్‌లను ప్రదర్శించనున్నారు. ఆస్ట్రేలియా, రోహిడీషియా, న్యాసాలాండ్, టాంగనీకా, ఘనా, కెనడా, న్యూజిలాండ్, మలయా, పాకిస్తాన్, మారిషస్, కాన్ ఇలెండ్స్ దేశాల ఫిలిమ్‌లను కూడా ప్రదర్శించనున్నారు.

కామన్వెల్తు దేశాలలోని ఆటపాటలనూ, సంగతి సందర్భాలనూ తెలుసుకోవాలని కుతూహలపడే విద్యార్థులకు ఈ ఫిలిమ్‌లు బాగా ఉపయోగపడతవి. ఈ సంస్థ కార్యక్రమాలలో ఇటువంటి ఫిలిమ్‌ల ప్రదర్శన ఒకటి.

టాగూరు జీవితంపై ఫిల్మ్సు డివిజను డాక్యుమెంటరీ

డాక్టర్ రవీంద్రనాథ్ టాగూరు జీవితంపై ఫిల్మ్సు డివిజనువారు తీయించిన డాక్యుమెంటరీ రవీంద్ర కవీంద్రుని శత జయంతుత్సవాల సందర్భంగా మే 7 వ తేదీన విడుదల అయింది.

విశ్వకవి జీవితంలోని ప్రధాన ఘట్టాలన్నీ యీ ఫిల్మ్సులో చిత్రీకరి చబడ్డాయి. కళకు సంస్కృతికి అంకితమై, ప్రతిభా సంపన్నులైన కుటుంబంలో జన్మించిన రవీంద్రుడు పూవుపుట్టగానే పరిమళించినట్లు తన శైశవ లోనే ప్రజ్ఞా ప్రాభవాలను ప్రదర్శించనారంభించారు.

మానవులు ఒకరిపైఒకరు సెరపుకునే అత్యాచారాలకు హింసకు రవీంద్రుని హృదయం గాయపడింది. జలియన్ వాలాబాగ్ విషాదంతంజరిగినవెంటనే ఆయన తన "సర్" బిరుదును పరిత్యజించాడు. ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రజ్వరిల్లినప్పుడు "నాగరికతకు పట్టిన విషమావస్థ" అనే పేరుతో ఆయన మానవాళికి చిరస్మరణీయమైన సందేశాన్ని ఇచ్చారు.

ఆయన రచనలవల్ల ఆయన నెలకొల్పిన విశ్వభారతి విశ్వవిద్యాలయం వల్ల ఆధునిక భారతదేశపు పుత్రగత్రాలలోని రవీంద్రుడు అగ్రగణ్యుడైనాడు.

ఎలిజబెత్ రాణి పర్యటనపై డాక్యుమెంటరీ చిత్రం

ఎలిజబెత్ రాణి భారతదేశ పర్యటనను గురించి రెండు డాక్యుమెంటరీ చిత్రాలు తయారు చేయబడ్డాయి. ఒక చిన్న డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా తయారుచేసి దేశమంతటా సినిమాహాళ్ళలో ప్రదర్శిస్తున్నారు.

ఎలిజబెత్ రాణికి కానుకగా ఇవ్వడానికి ఒక పెద్ద రంగుల డాక్యుమెంటరీ చిత్రం విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద తయారుచేయబడింది. దానిని కూడా భారతదేశంలోని వివిధకేంద్రాలలో ప్రదర్శించాలనుకున్నారు. మద్రాసు, కలకత్తా, నగరాలలో ఎలిజబెత్ రాణి వచ్చినప్పుడు అక్కడి విశేషాలన్నింటినీ పూర్తిగా ఆ చిత్రములో చేర్చలేదని మద్రాసు, పశ

హైదరాబాద్ పిలుపు

మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిత్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అతీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘ వ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥) 11 తేది ఉ॥ 7-30 నుండి 12-30, సా॥ 4-0 నుండి 6-0 గం॥ తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591) పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతశాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jallundur City (India)

8 వ సంయుక్త వారము



భక్త జయదేవ

అంజలీదేవి, నాగేశ్వరరావు.

సాగర్ హైద్రాబాద్.

ఆటలు: 6-00, 9-30.

(Trupix) విజయ విడుదల.

నేడు, రేపు సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు

వెంకి పెళ్లాం

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, శాజనులోచన.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.



జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

విజయవంతమైన 8 వ వారం

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: శివరాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగా, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్ - హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

ఆటల సమయమున మరియు ఉ॥ 10-0 నుండి మధ్య హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Bahar)

నేటి రాత్రి నేటి రాత్రి

పి. కె. ఫిలిమ్స్ వారి:

మిష్టి మెసోనా

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, నాజీర్ హుసేన్, మనోరమ.

లిబర్టీ బషీర్‌బాగ్. మనోహర్ సికింద్రాబాద్. ప్రకాష్ మంగల్‌హాట్.

నేడు 2 ఆటలు: 6-15, 9-30 గం॥ నేడు 3 ఆటలు 3-15, 6-15, 9-30

రేపు అన్ని థియేటర్లలోను మ్యాటినీలు.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

హృదయములను రంజింపజేసే ఉత్తమ కథావస్తువు. మరువురాని సంగీతము, పాటలతో ఆనందింపచేయు చిత్రం.

డి. బి. ఎన్. వారి

పెండ్లిపిలుపు

(తెలుగు)

అశోక్ హైద్రాబాద్. చిత్రా లక్ష్మి సికింద్రాబాద్. వరంగల్.

నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

రేపు 3 ఆటలు: 2-30, 6-0, 9-30

ముందుగా మీ సీట్లు బుక్ చేసుకోండి!

—పూర్ణా రిలీజ్

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

గురువారం, మే 11

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే), 7.00 తె-వా 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం. వా. 8-30 సంగీతపరిచయ కార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీసంసార్ (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ కోర్కెలకు, 7-00 తె-వా, 7-15 కలమ్-యి-జజాన్సే, 7-30 నేనుమాత్రంచేయలేనా? సొంత వైద్యం ప్రసంగము పి వి. రామచంద్రమూర్తి, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో వార్తా చిత్రం, 8-40 విరామ సంగీతం, 8-45 జి.ఎమ్.ఖాన్: సారంగి, 9 00 ఆం-వా, 1-15 ఉ-వా, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము "పోస్టాఫీస్" (విజయవాడనుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 జి. మీనాక్షి, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2 00 జి. మీనాక్షి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆ-వా, 9-15 లలిత సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసారవిశేషాలు, 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 అట్లూరి వీరభద్రయ్య: నాదస్వరం, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైద్రాబాద్ నుండి రిలే). 1-10 అట్లూరి వీరభద్రయ్య: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, వ్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము (హైద్రాబాద్ నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8.30 రేడియో వార్తా చిత్రం, 8-40 లలిత సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మశూచి నిర్మూలన కార్యక్రమ మూడవ రౌండునకు మే 10న సాయంత్రం 6 గంటలకు విక్టరీ గ్రౌండ్స్‌లో మేయర్ శ్రీ దుసాజ్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమము హైద్రాబాదు నగర వి సి వార్డులకు వాటి పరిసర ప్రాంతాలకు వర్తిస్తుంది.

మే 10న సాయంత్రం 7 గంటలకు హైద్రాబాదు రోటరీ క్లబ్బు లోటాకూర్ శత జయంత్యుత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాల్ రెడ్డి ఉపన్యసిస్తారు.

హిందీభూషణ్ పరీక్ష ఫలితాలు

హైద్రాబాద్, మే 9

1931 మార్చిలో హిందీ ప్రచార సభ హైద్రాబాదువారు జరిపిన హిందీ భూషణ్ పరీక్షలో ఈ దిగువ క్రమ సంఖ్యగల అభ్యర్థులు ఉత్తీర్ణులయినారు:

మొదటి తరగతి: 650 795 848 (1390).

రెండవ తరగతి: 24 68 94 102 103 (118) 197 200 229 231 (232) 239 240 241 252 469 499 514 532 543 546 614 615 617 (618) 645 718 719 764 769 770 771 773 774 (784) 786 788 791 800 801 805 806 810 811 818 820 (822) 836 839 849 850 862 871 872 874 875 876 877 883 885 889 890 891 893 895 896 897 898 (900) 921 922 923 979 1073 1135 1137 1171 1174 1175 1183 1198 1200 1206 1210 1211 1214 1215 1220 1221 1222 (1224) 1225 (1226) (1227) 1228 1229 1230 1231 1232 1233 1234 1238 1245 1253 1254 1274 (1277) 1289 1302 1303 (1383) (1384) (1389) 1396 1399 1400 1401 1405 1409 1410 1411 1419 1420.

మూడవ తరగతి: 5 13 14 17 20 25 26 30 31 34 (44) (47) (48) (49) 56 59 74 79 83 92 97 98 101 7 11 (22) 38 40 (43) 44 46 53 55 66 67 69 (76) (77) (78) 90 95 99 202 6 8 9 12 14 16 18 20 25 26 28 30 (33) 35 42 47 48 50 60 65 66 67 70 71 74 75 76 77 78 80 81 83 84 94 99 453 54 58 62 63 68 (72) (85) 86 87 88 91 95 96 504 5 6 7 11 13 16 17 19 23 24 31 33 36 40 44 45 48 49 (52) 53 (57) 80 82 86 94 96 603 5 6 13 19 20 21 22 23 25 29 31 33 34 35 42 43 44 47 48 51 58 68 71 75 76 81 87 89 90 705 6 7 10 11 12 15 16 17 21 28 (44) 45 (51) 53 (55) (56) 66 (75) 78 81 83 85 89 94 97 802 4 9 13 14 17 23 (24) (26) 27 28 29 34 37 40 41 42 43 45 47 51 52 55 56 (60) 63 73 81 82 86 92 94 (99) 904 12 18 19 24 25 28 29 37 38 58 63 (78) 91 94 1001 5 (6) 10 35 37 43 49 52 55 (56) (57) (59) (61) 67 (68) 69 72 74 75 76 84 88 90 95 1103 5 6 9 13 38 48 50 52 59 60 61 64 70 72 73 76 77 79 80 84 85 (87) 88 90 93 99 1202 3 8 9 12 16 18 (23) 39 44 47 51 55 57 58 59 60 63 66 70 71 73 76 79 80 81 84 85 86 87 88 90 97 1300 1306 (7) (87) 1402 7 15 18 21.

మౌఖికపరీక్షలో ప్యాసయి కంప్లీటు చేసుకున్నవారు: 1308 9 10 12 16 17 18 19 20 21 22 23 25 26 27 29 30 31 33 35 36 38 39 40 41 42 44 45 46 47 48 49 51 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 71 72 74 76 77 78 79 81 82 97 1424 25 26 27 28.

ఈనెల 15 తర్వాత క్రమసంఖ్య 301 నుండి 450 వరకుగల అభ్యర్థుల ఫలితాలు ప్రచురింపబడుతవి.

బ్రాకెట్‌లలో అంకెలుగల అభ్యర్థులు మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణులు కావలసి ఉంటుంది.

సంగారెడ్డిలో పురపాలక సంఘము వౌనువార్డులు

సంగారెడ్డి, మే 9

సంగారెడ్డి పురపాలక సంఘ పక్షమున 1954 సంవత్సరమునుండి వౌను వార్డుల పేర్ల విషయమున వాదవివాదముల పరిష్కారము 7 సంవత్సరములకుగాను మే 9వ తేదీ కమిటీ హాలులో వార్డులకు బోర్డుల నంటించు సమస్య ననుసరించి సభ్యులు ఏకగ్రీవ ఆమోదముతో ఈదిగువ ప్రకారం వార్డుల పేర్ల పట్టికను సిద్ధముచేసి యొక పత్రమును సంతకములతో పంపుకొనిరి.

వార్డుల పేర్లు ఇవి:- గోకులవాడ, బిళలువాడ, ప్రభువాడ, అజాదువాడ, రామస్వామివాడ, బసువేశ్వరవాడ, ప్రతాపువాడ, బాపువాడ, ప్రకాశ్‌వాడ, ఫతేవాడ, సర్దారువాడ.

ఇంటింటికి వెళ్ళి చేపల విక్రయం

హైదరాబాదు బెస్త సహకార సంఘంచే పథక పరిశీలన

హైదరాబాదు, మే 9

చేపలను ఆటోరిక్షాలలోనుంచుకొని యింటింటికి తిరిగి విక్రయించు పథక మొకటి హైదరాబాదు బెస్త హరిజన కేంద్ర సహకార సంఘ పరిశీలనలో నున్నదని తెలిసింది. హైదరాబాదు సికిందరాబాదు నగరాలలో ప్రతిరోజు 4 వేల మణుగుల చేపలు వాడబడునని అంచనా వేయబడింది. చేపలను విక్రయించుటకు బేగం బజారులోనూ, సికిందరాబాదులోనూ రెండు బ్రాంచి కార్యాయాలను ప్రారంభించు ప్రతిపాదన కూడ యుండట. ఈ సందర్భములో హైదరాబాదు బెస్తవారి సహకార సంఘం ప్రస్తుతము ప్రభుత్వముచే నిర్వహింపబడుచున్న చేపల స్టోరేజిని వశపరచాలని ప్రభుత్వాన్ని కోరిందట.

హైదరాబాదు బెస్తవారి సంఘ డైరెక్టర్ల బోర్డు

సహకార సంఘాల రిజిస్ట్రార్ యీ క్రింది సభ్యులతో హైదరాబాద్ బెస్తవారి సంఘమునకు డైరెక్టర్ల బోర్డును నియమించారు.

అధ్యక్షులు: మాధవరావు అన్నారు; ఉపాధ్యక్షులు: ఎస్. ఎన్. లక్ష్మయ్య, కార్యదర్శి: పి. ఎల్. పాపయ్య, సభ్యులు: డా॥ రామలింగయ్య (నిజామాబాదు) శ్రీయుతులు ఎమ్ వెంకటరామయ్య, సుందరిబాలయ్య, జి సత్యనారాయణ, జి. ఎస్. లక్ష్మణ్ (హైదరాబాదు), శ్రీ ఎన్. కొమరయ్య (కరీంనగర్), శ్రీ జి. రాజనరసు (ఆదిలాబాదు), శ్రీయుతులు పి. అయలయ్య, జి. సత్యానంద్, పి. ఇద్దయ్య (వరంగల్), శ్రీ ఎమ్. ఎల్. దేవరాజ్ (హైదరాబాదు.)

జాల్నాలో లూటీ, గృహదహనాలు

బొరంగాబాద్, మే 9

జాల్నాలో కొందరు దుండగులు దోపిడిగృహదాహనాలకు ప్రయత్నించినందువల్ల బొరంగాబాదు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ ఆయుధాలు ధరించి తిరుగడాన్ని ఐదుగురు లేక అంతకు ఎక్కువ మంది సమావేశమవడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వు జారీచేశాడు. ఇది జాల్నాలో వారము రోజులపాటు అమలులో ఉంటుంది.

సంగారెడ్డిలో టాగూరు శతజయంత్యుత్సవములు

సంగారెడ్డి, మే 9

విశ్వకవి రవీంద్రనాథ టాగూరు శతజయంత్యుత్సవములు సంగారెడ్డిలో 5-5-1961 నాడు జయప్రదముగా జరుపబడినవి. శ్రీ పి. రామచంద్రారెడ్డి అధ్యక్షులు పంచాయతి సమితి పటను చెరువుగారు అధ్యక్షత వహించిరి. శ్రీఆగమయ్యగారు విశ్వకవి గారి విద్యా ప్రతిభను కళోపాసనను గూర్చి యుపన్యసించిరి. దేవి ప్రసాదుగారు రవీంద్ర కవీంద్రుని జీవిత విశేషములను గూర్చివివరించిరి. శ్రీవీరమల్లి గౌడుగారు రవీంద్రుని భాషాసేవ నిరుపమానమని కొనియాడుచు వారిపై స్వరచితపద్యము నొకదానిని చదివిరి. తదుపరి యధ్యోక్షోపన్యాసము శ్రీరామచంద్రారెడ్డిగారు విశ్వకవిని పొగడుచు వారి యడగుజాడల్లో విద్యావంతులందరు యాధ్యాత్మిక చింతన కళోపాసకులు గావలయుననియు విద్యార్థులందరు క్రమశిక్షణ గలిగి శాకూరింటివారు కావలయునని స్పష్టీకరించిరి.

తదుపరి సంగారెడ్డి శ్రీమాణిక్య ప్రభు సాంస్కృతిక సమితివారు బెల్లంకొండ రామదాసుగారిచే రచింపబడిన "మాస్టర్జీ" నాటకమును ప్రదర్శించిరి. ఈ నాటక ప్రదర్శనమున సంగారెడ్డి పట్టణవాసులంతా పాల్గొనియుండిరి. విద్యావంతులకు ప్రముఖులనేకులు నాటకములో పాల్గొనిన నటీనటబృందమును గూర్చి యందలి పాత్రౌచిత్యమును గూర్చి యెంతో కొనియాడుతు సమితి కార్యకలాపములను గూర్చి ప్రశంసించిరి.

---

80 గంటల సైకలు ప్రదర్శనము

సంగారెడ్డి, మే 9

శ్రీరంగారావు అను 25 సంవత్సరముల యువకుడు 80 గంటలసేపు నిర్విరామముగా భూమిపై చేయు కృత్యములన్నియు సైకలుపైచేసి పట్టణ వాసుల నాశ్చర్య చకితులు గావించి 6-5-61 సాయంత్రము 5-30 గంటలకు ప్రదర్శనము ముగించెను.

శ్రీ టి. యస్. కపూర్ మెదకు జిల్లాకలెక్టరుగారు దీన్ని ప్రారంభించిరి. స్థానిక మున్సిపలు సభ్యులు పర్యవేక్షణ క్రమముగా జరుపుచుండ ఈ ప్రదర్శనము విజయవంతముగా జరుపబడెను.

లేఖావళి

చెరువుల మరామతు చేయించు గుత్తేదార్లు అగ్రిమెంట్ బాండ్‌కు ఫీజు చెల్లించాలా?

అర్యా!

గత మాసం మహబూబ్‌నగర్ జిల్లాకా అనేక గ్రామాలలో తహసీల్ ద్వారా ఎన్నో కుంటలు చెరువులు మరమ్మతు చేయబడినవి. చెరువులు, కుంటలు మరమ్మతు చేయించువారు చట్టరీత్యా అగ్రిమెంటు బాండ్ వ్రాసియిచ్చు పద్ధతి కలదు. అయిన శ్రీ సబ్ ఓవర్సియర్ గారు ప్రతి అగ్రిమెంటు బాండ్‌కు అయిదు రూపాయల ప్రకారంగా మరమ్మతులు చేయించు వారినుండి ఫీసు పేర వసూలు చేశారని తేట తెల్లమయినది. అగ్రిమెంట్ బాండ్ కైడబ్బు వసూలు చేయుట చట్టబద్ధమైన పని కాదని తెలిసింది. యిదే నిజమయిన ప్రభుత్వం తగు చర్యతీసుకుని యిట్టి అవినీతిని అరికట్టాలని కోరుచున్నాను.

టి. కిషన్
జానంపేట

ఉత్తర అంగోలా పరిస్థితి

లిస్బన్, మే 9

ఉత్తర అంగోలాలోని ఐదు ప్రదేశాలలో విప్లవకారులు నేడు మరికొన్ని దాడులజరిపారు. ఐతే ఇవన్నీ సఫలం కాలేదు తాండాకు 75 మైళ్ళు ఉత్తరానకల ఉక్వా గ్రామంపై ఈ దాడులు ఎక్కువగాజరిగాయి. ఇది రాకపోకలకు కీలకమైన కూడలి. ఇక్కడ తిరుగుబాటుదార్ల చేతుల్లో ఒక సైనికుడు మరణించాడు.

హిందూ "బలరామన్"కు జర్నలిస్టిక్ అవార్డు

న్యూయార్క్, మే 9

మద్రాస్‌నుండి వెలువడే హిందూ దినపత్రిక డిప్యూటి ఎడిటర్‌గా ప్రతిపాదింపబడిన కృష్ణమాచారి బలరామన్‌కు సిగ్మాడెల్టాచి జర్నలిస్టిక్ అవార్డులభించినది. ఈ బహుమతి 500 డాలర్ల నగదు బహుమతిని కల్గి ఉంటుంది.

హిందీకళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీ కృష్ణదత్తు నియామకం

హైద్రాబాద్, మే 9

వచ్చే విద్యా సంవత్సరంనుండి ప్రారంభింపబడనున్న హిందీ అర్ట్సు కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీ కృష్ణదత్తు ఎమ్. ఏ. బి. ఇడిని హిందీ మహావిద్యాలయ సమితి నియోగించింది. శ్రీ దత్తు 1940 నుండి కేశవ మెమోరియల్ బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో ఫస్టు అసిస్టెంట్‌గా పనిచేయుచున్నారు. కొంతకాలం వీరు శ్రీ వినాయక్‌రావ్ విద్యాలంకార్ పి.ఏ గా కూడ పనిచేశారు. హైద్రాబాద్, సికింద్రాబాద్ సాయం కళాశాలలో మూడు సంవత్సరాలపాటు హిందీ ఆచార్యుడుగను రెండు సంవత్సరాలు హైద్రాబాద్, సికింద్రాబాద్ హిందీ అధ్యాపకుల శిక్షణా కళాశాలల ప్రిన్సిపాలుగను, "ఆర్యభాను" 4 సంవత్సరాలు "ఆర్యభాను" సంపాదకులుగను వీరు పనిచేశారు.

కవితా గోష్ఠి

పామర్రు, మే 9

జమీ గొల్లేపల్లిలో శ్రీ తుమ్మల సీతారామబ్రహ్మంగారి భవనమునందు ఇటీవల కవితా గోష్ఠి జరిగింది. సభకు శ్రీ యర్రోజు మాధవాచార్యులు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు యర్రోజు మాధవాచార్యులు, కొడాలి ఆంజనేయులు, గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, కోగంటి దుర్గా మల్లికార్జునరావు, కాకాని నరసింహారావులకు శ్రీ తుమ్మల చౌదరి చందన తాంబూలములను నూతన వస్త్రములను శాలువాల నొసంగి సన్మానం చేశారు. శ్రీ వల్లభనేని వెంకటరత్న ప్రసాద్ వందనము లర్పించారు.

మే 22 న గద్వాల పురపాలక సంఘాధ్యక్షుని ఎన్నిక

మహబూబ్‌నగర్, మే 9

ఈమధ్యజరిగిన గద్వాల పురపాలక సంఘ ఎన్నికల ఫలితాలు అధికారికత్యా ప్రకటింపబడినవి. ఈ పురపాలక సంఘమునకున్న 17 స్థానాలకు శ్రీయుతులు డి. కె. సత్యారెడ్డి (ఎమ్. ఎల్. ఏ;) సూరప్ప, టి. అబ్దుల్లా, కె అబ్దుర్ రహమాన్, జి.నరసింహయ్య సుదర్శన్, మాసూంఖలీ, సాకె తిమ్మప్ప పట్టి వెంకటస్వామి, పి. ఆర్. రాయ్, బి. కృష్ణమూర్తి (అడ్వకేట్), జి. సుబ్బారెడ్డి, పర్వతరెడ్డి మన్న, జి. తాయన్న, ఎస్. యాలన్న, నాంచారి శ్రీమతి అచ్చమ్మ ఎన్నుకోబడినారు. పురపాలక సంఘాధ్యక్షుని ఎన్నిక మే 22 న నిర్వహింపబడును.



ఫరీదాబాద్ శాలనీలో (పంజాబ్) శాంతికోక యువకులు ఒక స్టవ్ కర్మాగారంలో పనిచేస్తున్న దృశ్యం.

అద్భుతమైన క్రొత్తన మూనా

ఆశ్చర్యకరమైన తక్కువ ధరలో!

6 వాల్వులు- 5 బ్యాండ్లు
ఎ-సి బ్యాండ్ స్ప్రెడ్



* 11 నుండి 120 మిటర్లకు నాలుగు షార్టు వేవ్ బ్యాండ్లు. మరియు ఒక మీడియంవేవ్ బ్యాండు.
* 10"×6" పి.ఎం. అండా కారపు లౌడ్‌స్పీకరు.
* రెండు దఫాలు లక్కపూతయిచ్చిన అందమైన పెట్టె.
* ఆధునికమైన 'ఇ' సీరిస్ నావల్ టైప్ వాల్వులు.
* విస్మయకరమైన పనితనము.
* ఉష్ణోగ్రతల కనుగుణమైన యంత్ర భాగములు.
* ఒక యేడాది పూచి.

రీసా

బి ఎస్. 5 నమూనా

వెల: రు. 370/-

ఎక్‌సైజ్ సుంకము, స్థానిక పన్నులు అదనము.

రీసా రేడియో షోరూమ్

మూసీ మ్యూజికల్ పి. బి. నెంబరు 3755
9/16, మౌంట్‌రోడ్, మద్రాసు-2.

ఫోన్: 84380. తంతి: ASSEMBLER.

12 వ సంయుక్త వారము!

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యాభర్తలు

కమల్ హైద్రాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

మరియు శ్రీనివాస్ వరంగల్.

నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

—నవయుగ. రేపు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మే 12 శుక్రవారం 2-30 నుండి విడుదల

శ్రీ భక్తి విశ్వాసముల చిత్రించిన అద్భుత గాథా చిత్రము.

శ్రీకాంత్ ప్రొడక్షన్స్ వారి

సతీ సులోచన

(ఇంద్రజిత్)

తా: అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి, రమణాచలం, సంధ్య.

దర్శకత్వం: ఎస్. రజనీకాంత్ బి. ఎ.

సంగీతం: టి. వి. రాజు.

సాగర్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్. రామా వరంగల్.

(Trupix) —విజయ విడుదల.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మే 8
(క్వింటల్ ధరలు)

వాపకరాంలు	58-00 60-00
గర్కలు	51-00 58-50
పాలకుర్కులు	56-50 58 50
24 నంబర్లు	62.50 64-00
బంగారుతీగెలు	64 50 70-00
గుల్జాలు	58 50 60-50
గొట్టెపియ్యం	49-00 51-00
కుమమియ్యం	59-00 60-50
దొడ్డియియ్యం	58-00 54-75
పెరణ్డు కొ॥	54-50 59-00
పాంబర్లు	65-00 70-00
కొత్త పాంబర్లు	64 00 69 00
మూకలు	28-00 88-50
వరంగల్ పాం. పాం	74-50 75.00
బన్ని గోనుమలు	53-00 56-50
శర్బతి గోధుమలు	51-50 54-00
కుమ్మలు	51-00 53-50
కందులు పెద్దవి	41-00 43-00
కందులు చిన్నవి	38-00 41-00
మినుములు	51-00 55-00
పెసరలు	44.30 47-20
తెల్లం కొ॥	29-00 35-00
పెసర్లు కొ॥	53-00 56-00
ఉ॥ కొన్నులు	36-00 39-00
[illegible] కొన్నులు	33-00 34-50
మిరపకాయలు	120-00 110-00
పసుపు	88-00 98.00
ఎల్లిగడ్డ కొ॥	9-00 13-50
చింతపండు కొ॥	60-00 80-00
నల్ల నువులు	32-00 32-50
తెల్లనువులు	150-00 162-00
వడ్లలు	
పెద్ద కందిపప్పు	56-00 57-00
చిన్న కందిపప్పు	52-00 53-00
పెసరపప్పు	53-00 56-00
పెసరపప్పు	72-00 76-00
మినుపపప్పు	71-00 73-00
అముదాలు	66-00 67-00
అంకపిండి	43-00 44-50
ఆలాదిదాన చి॥ 1॥	85-00 88-00
యెర్ర నువ్వులు	105-00 115-00
అల్లం	68-00 75-00
యెల్లిగడ్డ	52-00 70-00
పల్కునూనె	21.50 21-62
ధనియాలు	84 00 90-00
ఆలుగడ్డ	3-50 3-75

సెంట్రల్ రైల్వే

నోటీసు

ప్రయాణీకుల సౌకర్యార్థము స్టేషనులలో సింగిల్ ప్రయాణపు టికెట్లు అడ్వాన్సుగా యివ్వబడుచున్నవి. ప్రస్తుతము ఆ స్టేషనుల నుండి ప్రారంభించి యిచ్చుచున్నట్టు కాకుండా, అక్కడి నుండి తిరుగు ప్రయాణమునకు కూడా టికెట్లు ఇవ్వబడుచున్నవి. సూచన: బొంబాయి వి. టి. యందు మద్రాసునుండిబొంబాయి వి. టి. కి ప్రయాణపు టికెట్లు యివ్వబడును. అట్టి టికెట్లు ఒక మాసము అడ్వాన్సుగా మాత్రమే చెల్లును. ప్రయాణీకుడు టికెట్ కొని ప్రయాణము నిశ్చయించుకొన్న తరువాత టికెట్ పై ప్రయాణపు ఆరంభపు తేదీ చూపించబడును. తేదీ గుర్తించిన తరువాతనే ప్రయాణము ప్రారంభించుటకు టికెట్ చెల్లును.

టికెట్ పై గుర్తించిన తేదీకాక ఇతర తేదీలలో ప్రయాణము చేయు ప్రయాణీకులు టికెట్ లేని ప్రయాణీకులుగా భావించి, ఆ నిబంధనల ప్రకారము నిలిపివేయబడుదురు.

అట్టి టికెట్లు కలిగియున్న ప్రయాణీకులు అమలులోవున్న మామూలు నిబంధనల ప్రకారము రిజర్వేషనులు కలిగియుండెదరు. అయితే అట్టి టికెట్లను ఏ విధమైన రిజర్వేషన్ ప్రాధాన్యతలో చెల్చబడవు.

హైదరాబాద్ & సికింద్రాబాద్ టైర్ సిండికేట్

ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల రిజిస్ట్రేషన్ కార్డులలో దిగువ నంబర్లు గలిగి యుండి ఇంతవరకు పైర్లు సప్లయి కానట్టివారు, హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ రోడ్‌లో గల మా కార్యాలయముతో సంప్రదించవచ్చును. పైర్లు తీసుకొనే సమయమున వాహనము యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఇన్స్యూరెన్సు పాలసీలు మరియు సిండికేట్ రిజిస్ట్రేషన్ కార్డు చూపించవలసి యుండును.

7.00-20 నెంబర్లు 108 నుండి 110
7.50-20 నెంబర్లు 757 నుండి 761
8.25-20 నెంబర్లు 78 నుండి 89
9.00-20 నెంబర్లు 140

20-5-61 సాయంత్రం వరకు పైర్లు యివ్వబడును.

గుల్బాతి కమిషన్ నియామకం

1951 ఒడంబడికను కాదనుటకు కేంద్రమవలంబించిన ఒకవిధానమని శ్రీరాజ్‌గోపాల్ అభిప్రాయం

హైదరాబాద్, మే 9

కృష్ణా, గోదావరీ నదీ జలాల విషయంలో 1951 లో కుదుర్చుకున్న ఒడంబడికను కాదనుటకు కేంద్రప్రభుత్వం అవలంబించిన ఒక విధానమే దుల్లాతికమిషన్ నియామకమనిఆంధ్రప్రదేశ్ శాసనసభా స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ పి. రాజగోపాల్ నాయుడు నేడు అభిప్రాయం వెలిబుచ్చారు. 1951 ఒడంబడిక యున్నంతవరకు దానిని మార్చుటకుగాని, సవరించుటకుగాని కేంద్రానికి అధికారం లేదు. ఒడంబడిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులనునిరభ్యంతరంగా సాగించవచ్చు. వాటిని సాగించుటకు యెవరి అనుమతీ అక్కరలేదు. ఒడంబడిక క్రమముగా యున్నదా? లేదా అని కూడ కేంద్రానికి ప్రశ్నించే అధికారం లేదు. కనుక రాష్ట్రప్రభుత్వం యీ రెండు పనులను కొనసాగించి పూర్తిచేయాలి. ఈలోగా పరిస్థితులు విషమించకుండా కేంద్రం తప్పు మార్గాన్ననుసరించుచున్నట్లు దానికి తెలిపి ఆ మార్గాన్నుండి మరల్చుటకు రాష్ట్రప్రభుత్వం యత్నించాలని కూడ ఆయన అభిప్రాయ పడ్డారు.

— —

హన్మకొండలో దొంగతనాలు

హన్మకొండ, మే 9

2-5-61 రాత్రి కృష్ణా చేలర్సులో జరిగిన దొంగతనమువల్ల రు. 150నుండి 200 లోపు నష్టము జరిగినది. వెనుకతలుపు బ్రద్దలుకొట్టి సామాను అపహరించబడినది. వందలరూపాయలవిలువగల కట్ చేసిన గుడ్డలు వారుఅంటుకోలేదు. ఉలన్, సిల్కు, పార్కుస్కిన్ మరియు బిన్నీవరకు కుట్టి రడీ అయియున్న గుడ్డలే అపహరించబడినవి ఈ కృష్ణా చేలర్స్ మేనుకోడ్డుపెపోలీస్ స్టేషన్‌కు 100 గజాల దూరంలోఉంది.

— —

జాబుచేరినా డెలివర్ చేయని పోస్టాఫీసు

విజయపురి (నాగార్జున సాగర్) మే 9

విజయపురికి 2 ఫర్లాంగుల మేరలో నున్న ఒక వ్యక్తికి ఒకజాబు హైదరాబాదునుండి 20 రోజుల తర్వాత చేరిందట. ఈ జాబు హైదరాబాదు నుండి ఏప్రిల్ 10 న 2 గంటలకుపంపబడిందని ఏప్రిల్ 11 న 2.30 గంటలకు విజయపురి చేరిందనీ, కాని ఆ జాబు మే 4 న విజయపురిలో నున్న అవ్యక్తివ్యబడిందని తెలిసింది.

— —

శ్రీ వీరబ్రహ్మంగారి ఆరాధనా మహోత్సవములు

విజయవాడ, మే 9

శ్రీవిజయవాడమల్లిఖార్జునపేటలో వేంచేసి యున్న శ్రీ విశ్వ కర్మ వీరబ్రహ్మ సదాశివ ఆలయ లలితకళాశాల ఆవరణలో ది. 24-4-61 నుండి ది. 4-5-61 వరకు నేటి యుగ ధర్మమును కాలజ్ఞానముద్వారా బహిర్గతపరచిన జగద్జ్యోతి శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధనా మహోత్సవములు అతివైభవోపేతముగా జరుపబడినవి. ప్రముఖ వాణిజ్యవేత్తలు శ్రీ సొలస రామచంద్రరావు, సామా వీరరాఘవయ్య, రంగా సత్యనారాయణ, కేసి విశ్వనాథం, నాగముల్లి వెంకటేశ్వర రావు, ఉప్పరాపల్లి శాపనయ్య, పండిత దీవి నరసింహాచార్యులుమొదలగువారలతో పూజా కార్యక్రమములు భక్తి శ్రద్ధలతో పాల్గొని విజయప్రదమొనర్చిరి. శ్రీ లలిత కళాశాల ప్రిన్సిపాల్ లక్కోజు ఈశ్వరాచార్యులుగారు బ్రహ్మవీరబ్రహ్మేంద్ర స్వాములవారి కాశీజ్ఞాన ప్రభావములను గూర్చి ప్రసంగించారు. త్వరలో శ్రీవారి కాలజ్ఞానము ఇంగ్లీషు భాషలోనికి తర్జుమా చేసి విదేశాలకు అందించెదమని వాగ్దానము చేసిరి శ్రీదేవు విశ్వనాథాచార్యులు గారు వందన సమర్పణ చేసిరి.

పాకిస్తాన్‌లో బహుభార్యత్వానికి తహతహ

కరాచి, మే 9

బహు భార్యత్వానికి ప్రస్తుతము పాకిస్తాన్‌లో ప్రజలు మిక్కిలితొందరపడుచున్నారని అఖిల పాకిస్తాన్ మహిళా సంఘాధ్యక్షురాలు బేగమ్ రజియా మొహమ్మద్ అలి మహమ్మదీయ కుటుంబ ఆర్డినెన్స్ 1961 ని శీఘ్రంగాఅమలుపరచాలనిదేశమంతటి నుండి స్త్రీలు సంఘాన్ని అభ్యర్థించుచుండుటను ఆధారంగా చేసుకొని తెలియజేసింది. ఈఆర్డినెన్స్‌ప్రకారము రెండవ వివాహం చేసుకోవీలుండదు. ఆర్డినెన్స్ అమలులోకి రాకముందే ద్వితీయ వివాహాలు చేసుకొనుటకు పెక్కురు శాపత్రయ పడుచున్నారట ప్రస్తుతం ప్రాంతీయ ప్రభుత్వాలు ఆర్డినెన్స్‌కింద నిబంధనల ముసాయిదాను సిద్ధం చేయుచున్నవి. అయితే ఆ విధి అమలుపరచుటకు పూర్వము ద్వితీయ వివాహాలను నిరోధించుటకు వీలులేదు. పాకిస్తాన్ లో బహు భార్యత్వము అధికమగుటకు బేగంఅలీ స్త్రీ పురుషులను నిందించింది. తలిదండ్రులు గట్టి చర్య తీసుకున్న లేక అవివాహితులు రెండవ భార్యగా నుండుటకు వ్యతిరేకము కనబరచిన యీ సమస్య కొంతవరకు తగ్గిపోగలదని ఆమెఅభిప్రాయ పడింది.

— —

ప్రపంచ దారిద్ర్య నిర్మూలన

పాశ్చాత్య రాజ్యాలు సన్నిహితంగా పనిచేయాలని యు.ఎస్. ఉపాధ్యక్షుని సూచన

వర్జీనియా, మే 9

ప్రపంచ దారిద్ర్య నిర్మూలనకు సన్నిహితముగా పనిచేయడానికి పాశ్చాత్య రాజ్యాలు తగు మార్గాల అన్వేషించాలని యు.ఎస్. ఉపాధ్యక్షులు లిండన్ జాన్సన్ నేటిరాత్రి పేర్కొన్నారు.

ఆసియా పర్యటనకు బయలుదేరేముందు పత్రికా ప్రచురణల సంఘానికి అందచేసిన సందేశములో ప్రపంచములోని పేదదేశాలకు స్వాతంత్ర్యం దారిద్ర్య నిర్మూలనకు నమ్మకమైన మార్గాల చూపించగలదని నిరూపించాలని అన్నారు వీరు. భవిష్యత్ ప్రపంచ స్వాతంత్ర్య పరిపోషణకు సన్నిహిత సహకారము వినూత్న పద్ధతులు నూతన వ్యవస్థలు అవశ్యకమని వివరించారు.

— —

అల్లూరి సీతారామరాజు స్మారకదినోత్సవం

తెనాలి, మే 9

స్థానిక భారతీయజనసంఘ ఆధ్వర్యమున 7-5-61 తేదీన తెనాలి రణరంగ చౌకులో భారత స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారకదినోత్సవ సందర్భంలో గుంటూరుజిల్లా జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి రామాచార్యులు గారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగినది.

ప్రస్తుత దేశరాజకీయ పరిస్థితులదృష్ట్యా శ్రీ అల్లూరి సీతారామరాజు లాంటి వీరులను స్మరించుకొని వారి యొక్క త్యాగము, దేశభక్తిని అలవడుచుకోవలసిన అవశ్యకత యెంతైనాగలదని, వారియొక్క స్మారకార్థము ఆంధ్రశాసనసభలో వారిచిత్రపటమును యుంచవలయునని యు. ప్రత్యేక తపాలాబిళ్లలు ప్రకటించవలయుననియు, స్వదేశ స్వాతంత్ర్య సమరవీరుడు శ్రీ సీతారామరాజు, స్వరాష్ట్రసాధనకై ఆత్మార్పణ చేసిన శ్రీ పొట్టి శ్రీరాములుల నామములలో రామనామము గలదు కాబట్టి వీరుభయుల జ్ఞాపకచిహ్నముగ ఆంధ్రరాజధాని హైదరాబాదునకు 'రామనగర్' అని నామకరణము చేయవలసినదిగ అధ్యక్షులవారు ప్రభుత్వము వారికి విజ్ఞప్తి చేసిరి.

తెనాలి తాలూకా స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ కె. రోశయ్యగారు శ్రీ సీతారామరాజులాంటి దేశభక్తుల స్మారకోత్సవములను ప్రభుత్వ రాజకీయ పక్షము వారు జరుపనందులకు తీవ్రవిమర్శన తెలియచేయుచూ, శ్రీ రామరాజులాంటి యోధుల దేశభక్తిని అలవడుచుకోవలయునని ఉద్బోధించిరి.

ప్రముఖ పండితులు శ్రీ డి. వి. సూర్యనారాయణమూర్తిగారు శ్రీ రామరాజు యొక్క జీవితచరిత్ర ప్రజానీకహృదయాల్లో స్థిరంగా నిలిచిపోయేటట్లు గంభీరోపన్యాసమిచ్చుచూ, భారతస్వాతంత్ర్య విప్లవ సమరంలో పగతురగుండెలను పగుల గొట్టిన విప్లవవీరుడనీ, శివాజీవలె విదేశీయులను గడగడలాడించిన శ్రీ రామరాజును 'ఆంధ్రశివాజి' యనిన అతిశయోక్తి కాదనియు ప్రస్తుతం స్వదేశంమీద విదేశీయులు దురాక్రమణ జరిపిన దృష్ట్యాయిటువంటి దేశభక్తి పరాయణులను ఆదర్శముగ యుంచుకోవలయుననియు ప్రజానీకానికి విజ్ఞప్తిచేసిరి.

నగర వార్తలు

ఉచిత తెలుగు, హిందీతరగతులు

సుల్తాన్ బజార్ ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉచిత తెలుగు తరగతులను, మద్రాస్ దక్షిణ భారత హిందీ ప్రచారసభ అన్ని పరీక్షలకు ఉచిత హిందీ తరగతులను ప్రతిరోజు సాయంత్రం 6-30 గంటలనుండి నిర్వహించుటకు నాగరి ప్రచారిణి అకాడమి నిర్ణయించింది.

హిందీ భాషాబోధన గల రాత్రి పాఠశాల జూన్ 1వ తేదీనుండి ప్రారంభింపబడును. పై ఉచిత తరగతులు మాత్రం మే 15 నుండి ఆరంభింపబడతాయని తెలిసింది.

— —

వైశ్య బ్యాంక్

హైదరాబాద్ మే 9

వైశ్యబ్యాంక్ లిమిటెడ్ 1930లో ప్రారంభింపబడింది. రిజిష్టర్డు కార్యాలయం బెంగుళూరులో నున్న దీనికి దక్షిణదేశమున 18 శాఖలున్నవి. 1960 లో 8 శాఖలు టి నరసిపూర్, హైదరాబాద్, సికింద్రాబాదులందు ప్రారంభింపబడినవి.

మెదట రు. 71,000 పెట్టుబడితో ఆరంభింపబడినా 1946లో ఆ మొత్తం రు. 21 లక్షలకు పెరిగింది. అందు రు. 11,58,000 మాత్రమే పూర్తిగా చెల్లింపబడిన వాటాలమొత్తం ప్రస్తుత స్టాట్యుటరీ రిజర్వుఫండ్ రు. 4 లక్షలు బ్యాంక్ వ్యాపారంలో తగు ప్రగతిని సాధించినదనవచ్చు. 1941 లో రు. 4 వేల నికరలాభముండింది. 1960 లో రు. 2,29,000 లకు పెరిగిందని ఆడిటర్ల లెక్కల వల్ల తేలింది.

— —

కర్నూలు హోటల్ పనివారల సంఘము

ముఖ్యమంత్రి వద్దకు రాయబారము

కర్నూలు, మే 9

పట్టణ అజంతాహోటల్ పనివారలు 80 మంది జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకత్వాన, ముఖ్యమంత్రిగారైన శ్రీ డి. సంజీవయ్యగారిని కలుసుకొని. లేబరు ఆఫీసర్ ప్రకారము హోటల్ పనివారలకు, హక్కులు యివ్వకుండా, యజమానులు యిబ్బందులు పెట్టుచున్నారని, తమ న్యాయమైన హక్కులు గుర్తించవలయునని, యిప్పటికి 8 మాసములనుంచి. ఆజంతా హోటల్ ప్రొప్రయిటరు గారిని కోరుచూ, లేబరు డిపార్టుమెంటుకు తెలుపుకొని యున్నారని నివేదించిరి. అనంతపురము లేబరు ఆఫీసరుగారు కార్మికుల సమస్యలు పరిష్కరించుటకు రాగలనని రెండు నోటీసులు ప్రొప్రయిటరుగారికి పంపి, రెండుసార్లు ఆఫీసరుగారు కర్నూలు వచ్చి యున్నప్పటికిని ఆయన సమక్షమునకు ప్రొప్రయిటరుగారు రాకతప్పించుకొని యున్నారని గూడా ఈ ప్రతినిధివర్గం వివరించినది.

ది. 5-5-61 తేదీన నిష్కారణముగ పనిలో నుండి తొలగించిన కార్మికుడైన సుబ్రహ్మణ్యము పనిలోనికి రాగా, ప్రొప్రయిటరుగారు అంగీకరింపక, ఆయనను గెంటివేయుచుండగా, తోటి కార్మికులు కార్మికుని పట్ల దయచూపవలయునని ప్రొప్రయిటరుగారిని కోరియున్నారు. అందర్ని వెళ్ళిపొమ్మని ప్రొప్రయిటరుగారు చెప్పగా, అందుకు కార్మికులు నిరాకరించినందున, పోలీసుల పిలిపించియున్నారు. పోలీసులు స్టేషన్‌కు తీసుకొనిపోయి జామీనుపై విడుదల చేసియున్నారు.

యిప్పటికి 8 రోజులనుంచి, 80 మంది కార్మికులు నిరాకులై యిబ్బందులకు లోనగుచున్నారు. ప్రభుత్వము వెంటనే జోక్యము తీసుకొని, అన్ని హోటళ్లలో లేబరు ఆక్టు అమలుపరచునట్లు చూడవలయునని, తొలగించిన 80 మంది కార్మికులను పనిలోనికి తీసుకొనునట్లు చేయవలయునని, కనీస వేతనములు నిర్ణయించవలయునని ముఖ్యమంత్రిని కోరినారు.

— —

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కొరత

కామన్‌వెల్తు దేశాలలో అధికమని డాక్టరు ఝూ

మాంట్రియాల్, మే 9

కామన్‌వెల్తుయొక్క అభివృద్ధిలోప దేశాలలో విద్యాపరిస్థితులుతీవ్రగతిన అభివృద్ధి చేయడానికి ఉపాధ్యాయుల కొరత ప్రధాన ఆటంకముగా ఉన్నదని కామన్‌వెల్తు విద్యాసంధాన యూనిట్ డైరెక్టరు డాక్టరు వాణి శంకర్ ఝూ (ఇండియా) అభిప్రాయపడినారు. విద్య యొక్క కాంక్ష ప్రజలలో పెరుగుతున్నదని అందుకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు పెరుగాల్సి ఉన్నదని అన్నారు వీరు.

విదేశాలలో రవీంద్రుని జయంత్యుత్సవాలు

న్యూఢిల్లీ, మే 9

రవీంద్ర కవీంద్రుని శతజయంత్యుత్సవాలు మే 7 వ తేదిన ప్రపంచం అంతటా జరిగాయి. వివిధ దేశాల నుంచి యీ ఉత్సవాలను గురించి వచ్చిన వార్తలలో కొన్ని ఇవి:-

అర్జెంటీనా:-టాగూరు శతజయంత్యుత్సవాలను నిర్వహించే అర్జెంటీనా జాతీయ సంఘ రాజధాని సిటారు ఇసిడ్రోలో ఒక వీధికి రవీంద్రనాథ్ టాగూరు పేరుపెట్టారు. ఈ సందర్భములో జరిగిన సమావేశంలో విదేశ వ్యవహారాల మంత్రి, విద్యాశాఖ మంత్రి, ఉపమంత్రి పాల్గొన్నారు.

చెకోస్లావేకియా:- ప్రాగ్‌లో ఈ సందర్భంగా ఒక మాటినీ, ఒకప్రత్యేక సంగీత కచేరీ ఏర్పాటు చేయబడ్డాయి

జర్మనీ:- పశ్చిమ బెర్లిన్‌లో కళా పరిషత్తులలో శతజయంత్యుత్సవాలు జరిగాయి. యూరప్‌లోని ప్రముఖ భారతీయ సంస్కృతవేత్త హెల్మట్ వాన్ గ్లాసెనాప్ రవీంద్రుణ్ణి ప్రశంసిస్తూ, టాగూరు కేవలం స్వాప్నికుడు మాత్రమే కాదనీ, ఆయన ఎప్పుడూ తనసిద్ధాంతాలను ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేసేవారనీ అన్నారు.

ఇండోనీషియా:- మాజీ ప్రధాన మంత్రి అలీ శాస్త్రమిజోజో, భారతీయ రాయబారి డాక్టరు జె ఎన్. ఖోస్లా, ఇండోనీషియాలోని మూడు ప్రధాన విశ్వవిద్యాలయాల ఆధ్యక్షులు రేడియోలో ప్రసంగిస్తూ రవీంద్రునికి జోహార్లర్పించారు చిత్రనాటక ప్రదర్శనం, టాగూరుపై సత్యజిత్ రాయ్ తీసిన ఫిల్ము ప్రదర్శనం మొదలైనవి ఉత్సవకార్యక్రములోని ప్రధానాంశాలు.

జపాను:- గేయ, నృత్య నాటక ప్రసంగాలతో జపాను గురుదేవునికి జోతలర్పించింది. చిత్రాంగద నృత్య నాటకం ప్రదర్శించారు. టాగూరు "భారత్ తీర్థ" పద్యపఠనం రికార్డు వినిపించారు.

ఫిలిప్పీన్సు:- భారతీయరాయబారి చేసిన విందతో ఉత్సవాలు ప్రారంభం అయినాయి. ఈ సందర్భంలో టాగూరుపై తీసిన చిత్రం ప్రదర్శింపబడింది

నేపాలు:- నేపాలు రాజుమహేంద్ర టాగూరు శతజయంత్యుత్సవాలను ప్రారంభించారు. నేపాలుకళాకారుడు బాంగ్దేవ్ వ్రాసిన టాగూరు చిత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. పంకజ్ మల్లిక్ బృందం రవీంద్ర సంగీతం వినిపించారు.

సిక్కిం:- సిక్కిం మహారాజా ఉత్సవాలను ప్రారంభించారు. టాగూరు జీవితంపై చర్చాగోష్ఠి జరిగింది

— —

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం

జీతపు బిల్లులనుంచే మినహాయింపు నిరోధకం

న్యూఢిల్లీ, మే 9

జాతీయ చిన్నమొత్తాల పొదుపు ఉద్యమ కేంద్ర సలహాసంఘం సభ్యులు, రాష్ట్ర సలహా సంఘాల సభ్యులతో రెండ్నాళ్ళ సమావేశము నేడు ముగిసింది. గత సంవత్సరములో ఒక్కొక్క రాష్ట్రము చిన్నమొత్తాల పొదుపు ఉద్యమము విషయములో సాధించిన ప్రగతిని సమీక్షించి పెట్టుబడి దారులకు ఇతోధిక సౌకర్యాలు కల్పించే విషయమై చర్చలు జరిపారు.

పెద్ద సంస్థలలోనూ, పరిశ్రమలలోనూ, ఫ్యాక్టరీలలోను ఉద్యోగుల అనుమతితో జీతపు బిల్లునుంచే పొదుపు ఉద్యమానికి మొత్తాలను మినహాయించుకునే పద్ధతి విషయంలో పబ్లిక్ రంగములోని సంస్థలు మార్గదర్శకము కావాలని యీ సమావేశం సిఫార్సుచేసింది. రక్షణ, రైల్వేలు, ఉక్కు, గనులు, ఇంధనం, వాణిజ్య పరిశ్రమలు, రవాణా కమ్యూనికేషన్సు మంత్రిత్వశాఖ క్రిందగల సంస్థల అజ్మాయిషీచేసే మంత్రిత్వశాఖల ప్రతినిధులు, యీ సిఫార్సును సాధ్యమైనంతవరకూ అమలు జరపడానికి అంగీకరించారు. బహుమతి బాండ్ల అమ్మకాన్ని పెంపొందించడానికి ఒక్కొక్క రాష్ట్రానికి కోటా నిర్ణయించాలనీ, జిల్లాలు, బ్లాకులవారీగా కూడా నిర్ణయించాలనీ సిఫార్సు చేశారు.

పోస్టాఫీసులద్వారా ప్రమాణీకరించిన పథకాన్నీ పద్ధతిని సమీక్షించి పథకాన్ని బ్రహ్మాండంగా దానిని సవరించడానికి అంగీకరించబడింది చిన్నమొత్తాల పొదుపు ఉద్యమము సహకారోద్యమము జీవిత బీమా కార్యక్రమం ఒకదానికొకటి పోటీగా కాకుండా ఒకదాని నంతనంతర ఒకటి అమలు జరగాలనీ, జాతీయ ప్రణాళికా పొదుపు పత్రాలను సహకార బ్యాంకు రు. 25,000 నుంచి 1 లక్షవరకూ ఖరీదు చేయడానికి ఆర్థికమంత్రిత్వశాఖ ఇటీవల చేసిన నిర్ణయం హర్షదాయకమనీ అన్నారు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ యీ సమావేశాన్ని ప్రారంభించారు. ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరినిహ్లా అధ్యక్షత వహించారు. పంజాబు, గుజరాత్ ముఖ్యమంత్రులు కేరళ ఉపముఖ్యమంత్రి, మహారాష్ట్ర చిన్నమొత్తాల పొదుపు ఉద్యమమంత్రి మైసూరు, గుజరాత్, బీహార్ల ఉప ఆర్థికమంత్రులూ యీ సమావేశానికి హాజరైనారు.

అమెరికాలో టాగోర్ ఉత్సవాలు

హోవార్డు యూనివర్సిటీలో వివిధ కార్యక్రమాలు

వాషింగన్, మే 9

స్థానిక హోవార్డు యూనివర్సిటీలో రవీంద్రనాథ్ టాగోర్ శతజయంతి ఉత్సవాలు ఆ మహాకవి, తాత్విక వేత్త రచించిన "చండాలిక" నాటక ప్రదర్శనతో మే 8 వ తేదీన ప్రారంభమైనవి.

యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు, భారత రాయబార కార్యాలయోద్యోగులు, అమెరికా ప్రభుత్వాధికారులు, పరిసర ప్రాంతాల విశ్వ విద్యాలయాల విద్యార్థులు, మొత్తం 800 మంది ఆ తొలి ప్రదర్శనాన్ని తిలకించారు, నాటకారంభంలో డ్రామా డిపార్టుమెంటు డైరెక్టరు ఓవెన్ డాడ్సన్ భారతదేశంలో అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ సందేశాన్ని వినిపించారు హోవార్డు యూనివర్సిటీ విద్యార్థుల్లో, అమెరికన్లూ, భారతీయులూ కూడా ఆ నాటకంలో పాత్రలు వహించారు.

న్యూయార్కులో మే 6 వ తేదిని ఆ కవి, తాత్వికవేత్త, విద్యావేత్త రవీంద్రుని శత జయంతినాడు ఆయన రచించిన "కింగ్ ఆఫ్ ది డార్క్ చేంబర్" 100 వ ప్రదర్శన కూడా జరిగింది.

ఫిబ్రవరి 2 వ తేదీ మొదలుకొని ఆఫ్ బ్రాడ్వే నృత్య నాటక ప్రదర్శనం నిరంతరం సాగుతున్నా ప్రజలు ఎంతో ఆసక్తితో చూస్తూనే ఉన్నారు. టాగోర్ గౌరవార్థం న్యూయార్కు పబ్లిక్ లైబ్రరీలో రెండునెలలపాటు ఒక విస్తృత ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

న్యూయార్క్ నగరంలో టాగోర్ శత జయంతిని పురస్కరించుకొని జరిగే వివిధ కార్యక్రమాల్లో మే మొదటి తేదీ మొదలు జూన్ 30 వ తేదీవరకు ఉండే మిడ్ టౌన్ మన్‌హాటన్ ప్రదర్శన ఒకటి.

దీనిలో ఆ మహాకవి వ్రాత ప్రతులు, పద్యాలు, నాటకాలు వ్యాసాల తొలి ప్రచురణలు. జీవిత చరిత్రలు, కవికి సమర్పించిన జోహార్లు చిత్రపటాలు మొదలైనవి ఉంటవి.

ఈ ప్రదర్శనలో చెప్పుకో దగిన వాటిలో ఆ కవీంద్రుని 70 వ జయంతిని పురస్కరించుకుని 1931 లో ప్రచురింపబడిన "ది గోల్డెన్ బుక్ ఆఫ్ టాగోర్" ప్రతి ఒకటి దీనిలో మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధి, ఆల్బర్టు ఐన్‌స్టీన్, జాన్ మేస్ ఫీల్డు, జాన్ మేస్ మ్యాస్, అండ్ గైడ్ ప్రభృతి వ్యాసావళి ఉన్నది

టాగోర్‌కు నోబెల్ బహుమానం తెచ్చిన "గీతాంజలి" గేయమాలను ఇంగ్లీషు బెంగాలీ భాషలు రెండింటిలో ఇక్కడ ప్రదర్శించారు.

ఆ మహాకవి తాత్విక వేత్త శతజయంతి సందర్భంలో న్యూయార్కు టైమ్సు వారపత్రికలో "థాట్స్ ఆఫ్ టాగోర్" అనే ప్రత్యేకవ్యాసం ప్రకటించారు

లాస్ ఏంజెలెస్‌లో అధికారపూర్వకంగా ప్రకటింపబడిన "టాగోర్ వారం"లో అక్కడ నివసిస్తున్న ఇద్దరు భారతీయులు టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొన్నారు వీరు: ఇండియా- అమెరికా కల్చరల్ అసోసియేషన్ పబ్లిక్ రిలేషన్సు రివ్రజెంటేటివ్ ఆర్. లాల్‌సింగ్, సదరన్ కాలిఫోర్నియా యూనివర్సిటీ అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంటు మిస్ అరుణా రాయ్.

అమెరికా పసిఫిక్ కోస్తా ప్రాంతంలోని ఈ మహానగరం ప్రసారంచేసే "పనోరామా పసిఫిక్" కార్యక్రమములో వారు పాల్గొన్నారు ఆ కార్యక్రమాన్ని అధిక సంఖ్యాకులు తిలకిస్తారు.

సైర్ క్యూజ్ యూనివర్సిటి (న్యూయార్కు రాష్ట్రం) బాలూకు మూడు విద్యార్థి బృందాలు సమష్టిగా రవీంద్రనాథ్ టాగోర్ గౌరవార్థం ఒక కార్యక్రమం నిర్వహించినవి.

ఇక్కడి భారతీయ విద్యార్థుల సంఘాధ్యక్షుడు సయూద్దీన్ సలీమ్ తన సంఘం సభ్యులు 63 మందితో టాగోర్ మహాకవి శత జయంతి జరపాలని సమాలోచనలు ప్రారంభించినప్పుడు అక్కడి అమెరికన్ విద్యార్థులు ఇతర అంతర్జాతీయ విద్యార్థులకు కూడా ఆ ఆలోచన ఎప్పటి నుంచో ఉన్నదని తెలిసింది

"ఇది కేవలం భారతీయులే జరపాలనేనియమాన్ని మేము పెట్టవలచుకోలేదు" అన్నారు సలీం

తత్ఫలితంగా, భారతదేశంలో ఆ విశ్వకవి గౌరవార్థం సెలవుగా పరిగణించిన మే 8 వ తేదీని. ఈ యూనివర్సిటీ మాక్స్‌వెల్ ఆడిటోరియమ్‌లో విద్యార్థులందరూ ఆ ఉత్సవాన్ని బ్రహ్మాండంగా జరుపగలిగారు.

తూర్పు పాకిస్తాన్‌లో దారిద్ర్య పరిస్థితులు

సరిహద్దులు దాటి అనేక మంది ముస్లింల రాక; అరెస్టు

కరీంగంజ్, మే 9

బాదర్‌పూర్ రైల్వే ప్లాటుఫారం మీద మే 5 న రైల్వే పోలీసులు 82 మంది పాకిస్థాన్ పౌరుల్ని అరెస్టు చేశారు. పాస్‌పోర్టులు లేకుండా వీరు కరీంగంజ్ సరిహద్దుదాటి వచ్చిన నేరానికి అరెస్టయ్యారు.

తూర్పు పాకిస్థాన్‌లో ఆర్థికదుస్థితి వ్యాపిస్తున్నందున తాము ఇక గత్యంతరం లేక తమ స్థలాలు విడిచిరావలసి వచ్చినట్లు వారు పోలీసులకు చెప్పారు.

ఏప్రిల్ లో యీ రైల్వేస్టేషన్‌లో 64 గురు పాకిస్థానీయులు అరెస్టు చేయబడ్డారు.

— —

ప్రేలుడువల్ల ముగ్గురిమృతి

లాహోర్, మే 9

ఇక్కడ ఒక ఇంటిలో నిలువ చేయబడిన ప్రేలుడు సామగ్రి హఠాత్తుగా ప్రేలడంవల్ల ఒక స్త్రీ ఇద్దరు పిల్లలు మరణించారు. ఒక వ్యాపారస్తునిఇంట మూడవ అంతస్తులోగల గదిలోఉంచబడిన ప్రేలుడుసామగ్రి ఇది.

...—

16 లక్షల వ్యయంతో నిర్మాణమౌతున